



# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక






కర్నూలు సంపుటి : 04, సంచిక :41 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ శనివారం -03 - అక్టోంబర్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


## ఫ్లైదుబాయ్ ఘటన.. పైలట్ స్మిత్ మచ్చర్ యూఏఈకి ఎయిర్‌లిఫ్ట్



కో-పైలట్ దాడి ఘటనలో గాయపడిన స్మిత్ మచ్చర్

చికిత్స కోసం యూఏఈకి తరలింపు

స్మిత్ మచ్చర్ ఆరోగ్యం నిలకడగా ఉందన్న భారత రాయబార కార్యాలయం

హైదరాబాద్ : ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన దాడిలో గాయపడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం యూఏఈకు ఎయిర్‌లిఫ్ట్ చేశారు. దుబాయ్-ఇజ్రాయెల్ విమానంలో కో-పైలట్ దాడికి దిగిన అనంతరం, ఆ విమానం సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండ్ అయిన విషయం విదితమే. విమానం ల్యాండ్ అయిన వెంటనే కెప్టెన్ మచ్చర్‌ను అక్కడి సైనిక ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయనను తదుపరి వైద్యం కోసం యూఏఈకి తరలించగా, స్మిత్ మచ్చర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. మిగతా..2లో

## రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ

కరవు పరిస్థితులపై చేపట్టాల్సిన చర్యలపై

కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలని తెలంగాణ

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన

హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. తీవ్ర వర్షాభావం వల్ల దాదాపు 235 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. మిగతా..2లో

## రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించాం: మంత్రి నారాయణ



- ఏపీలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించామని మంత్రి నారాయణ అన్నారు.
- రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించాం: మంత్రి నారాయణ

నెల్లూరు, అక్టోబర్ 1: ఏపీలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించామని మంత్రి నారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. వైజాగ్, విజయవాడలో వేలాది మందికి శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలు ఇచ్చామని చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'నెల్లూరులోనూ గతంలో 1450 మందికి పట్టాలిచ్చామని తెలిపారు. త్వరలో మరో 1250 మందికి పట్టాలిస్తాం. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎన్నికల్లో విజయం సాధిస్తాం. నా కుటుంబ సభ్యుల్లో కూడా ఎవరూ రాజకీయాల్లోకి రారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

# హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- గత వైఎస్సార్సీపీ పాలనలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయారని కూటమి ప్రభుత్వంలో వారంతా ఏపీకి క్యూ కడుతున్నారని చంద్రబాబు అన్నారు.
- బాపట్ల జిల్లా రేపల్లెలో నిర్వహించిన ప్రజావేదిక సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.



అమరావతి : 34 శాతం బీసీ రిజర్వేషన్లను హైకోర్టు కొట్టివేయడంతో సుప్రీంకోర్టు వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలోని అర్వపల్లిలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఈ అంశంపై స్పందించారు. ఎన్టీఆర్ కాలం నుంచి బీసీలు అండగా ఉన్నారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో తానే 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశానని చెప్పారు. ఆ తర్వాత వచ్చిన గొడ్డలిపార్టీ రిజర్వేషన్లను 24 శాతానికి మార్చిందని విమర్శించారు. దీంతో 1.68 లక్షల ఉద్యోగాలు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. మళ్లీ తాము అధికారంలోకి వచ్చాక 34 శాతానికి పెంచామని తెలిపారు. కానీ గొడ్డలి పార్టీ మరోసారి కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లను అడ్డుకుందని మండిపడ్డారు.

## లోకేశ్‌పై రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు.. ఇతర నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచన



కొచ్చిలో జరిగిన ఓ కార్యక్రమంలో లోకేశ్‌ను

ఇంటర్వ్యూ చేసిన రాజ్‌దీప్

స్క్రిప్ట్ లేకుండా కఠిన ప్రశ్నలకు సూటిగా

బదులిచ్చారని కొనియాడిన వైనం

చాలా స్పష్టంగా సమాధానాలు ఇచ్చారని ప్రశంస

అమరావతి : సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్.. ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్‌పై ప్రశంసలు కురిపించారు. తాను చేసిన ఇంటర్వ్యూలో లోకేశ్ వ్యవహరించిన తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కఠినమైన ప్రశ్నలకు మిగతా..2లో

## మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?



- భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన
- అక్టోబరు 15 నుంచి 21 మధ్య దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు వచ్చే ఛాన్స్ ఉందని వెల్లడి
- మరో కొద్ది రోజుల్లో నైరుతి రుతుపవనాలు ముగియనున్నాయన్న ఐఎండీ

ఢిల్లీ : దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15-అక్టోబర్ 21 మధ్య ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో నైరుతి రుతుపవనాలు రాబోయే రెండు- మూడు రోజుల్లో ముగియనున్నాయని వెల్లడించింది. చెన్నైలోని పల్లికరణైలో

## కో-పైలట్‌కు 'తీవ్ర ఇస్లామిస్ట్ భావజాలం'.. నెతన్యాహు సంచలన ఆరోపణలు!

- భారత పైలట్ స్మిత్‌పై దాడి చేసిన కో-పైలట్ ఒమన్ జాతీయుడని ఇజ్రాయిల్ చెబుతోంది.
- భారత పైలట్‌పై దాడి చేసిన కో-పైలట్ "ఇస్లామిస్ట్ ఇండోక్ట్రినేషన్"కు గురయ్యాడని చెప్పారు.



ఢిల్లీ : ఫ్లైదుబాయ్ 1073 విమానం ఘటనలో భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై దాడి, విమానాన్ని కూల్చే ప్రయత్నంపై ఇజ్రాయిల్ దర్యాప్తు చేస్తోంది. యూఏఈతో కలిసి దర్యాప్తులో పాలుపంచుకుంటోంది. ఈ దాడి ఘటనలో కో-పైలట్ తీవ్ర ఇస్లామిక్ భావజాలానికి ప్రభావితమై ఉన్నాడని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆరోపించారు. ఈ ఘటన వెనక అతడికి ఎవరైనా సహకరించారా? ఇరాన్‌తో ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత పైలట్ స్మిత్‌పై దాడి చేసిన మిగతా..2లో

## ఆసియా క్రీడల విజేతలకు ప్రధాని మోదీ ప్రశంసలు.. సెయిలింగ్, ఆర్చరీ, స్క్వాష్ మెడలిస్టులకు అభినందనలు!

- అంతర్జాతీయ వేదికపై అసాధారణ నైపుణ్యంతో దేశ ప్రతిష్ఠను పెంచిన అథ్లెట్ల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.
- ప్రతికూల పరిస్థితుల్లోనూ అద్భుతమైన సంకల్పంతో పోరాడి పోడియంపై సముచిత స్థానం దక్కించుకున్నారని ప్రశంసించారు.



ఢిల్లీ : జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడలు 2026లో అద్భుత ప్రదర్శన కనబరిచి సెయిలింగ్, ఆర్చరీ, స్క్వాష్ విభాగాల్లో పతకాలు సాధించిన భారత క్రీడాకారులను ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఘనంగా అభినందించారు. అంతర్జాతీయ వేదికపై అసాధారణ నైపుణ్యంతో దేశ ప్రతిష్ఠను పెంచిన అథ్లెట్ల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఒత్తిడిని అధిగమించి కాంపౌండ్ ఆర్చరీ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించిన గణేష్ మణి రత్నం తిరుమూరుపై ప్రధాని ప్రశంసల జల్లు కురిపించారు.

## వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ కలిసి ఉంటారా?



- వచ్చే ఎన్నికల వరకు రేవంత్, మహేష్ కలిసి ఉంటారా అని జీవన్ రెడ్డి ప్రశ్న
- వీళ్ల జోడీ మళ్లీ అధికారంలోకి వస్తుందని గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా
- మల్కాజ్ గిరి ఎంపీ స్థానంలో ఉన్న ఒక్క ఎమ్మెల్యే స్థానం కూడా గెలవలేదని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ జోడీ ఉంటుందా? అని సూటిగా ప్రశ్నించారు. వీరి జోడీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వీళ్లు గొప్పగా చెప్పుకుంటున్నారని...

# మా ఆస్తులు.. మీ ఆస్తులు..

# విచారణకు సిద్ధమా?

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్
- తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్
- ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. మిగతా..2లో

## బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?



బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి

ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి చేస్తోందని ఆరోపణ

హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు

కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ

హైదరాబాద్: ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని, అయితే ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కేటాయింపులపై మిగతా..2లో

## రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించాం: మంత్రి నారాయణ

నా కూతురు షరణి మేయర్‌గా పోటీ చేయరు. ఇవన్నీ వట్టి ఆరోపణలు. నాపై ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా.. నేను పట్టించుకోను. పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగానే కన్పిస్తుంది. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాను. ప్రజలకు సేవ చేస్తాను' అని మంత్రి నారాయణ అన్నారు.

## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

## ఆసియా క్రీడల విజేతలకు ప్రధాని మోదీ ప్రశంసలు..

## సెయిలింగ్, ఆర్చరీ, స్క్వాష్ మెడలిస్టులకు అభినందనలు!

తీవ్రమైన పోటీలోనూ సంయమనం, అచంచలమైన పోరాట పటిమ కనబరిచి అద్భుత విజయాన్ని అందుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు పోటీల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మహిళల స్క్వాష్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అనహత్ సింగ్, జోష్నా చినప్ప, తన్వి ఖన్నా, షమీనా రియాజ్‌ల బృందాన్ని ప్రధాని మోదీ అభినందించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అద్భుతమైన సంకల్పంతో పోరాడి పోడియంపై సముచిత స్థానం దక్కించుకున్నారని ప్రశంసించారు. భారత మహిళా స్క్వాష్ క్రీడాకారిణులు సాధించిన ఈ విజయం దేశంలో ప్రాచుర్యం పొందుతున్న స్క్వాష్ క్రీడ వైపు యువతను మరింతగా ఆకర్షించడానికి, వారిలో సరికొత్త స్ఫూర్తిని నింపడానికి ఎంతగానో దోహదపడుతుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు సెయిలింగ్ పురుషుల, మహిళల స్కిఫ్ విభాగాల్లో రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్న సెయిలర్ల కృషిని కూడా ప్రధాని కొనియాడారు. దేశానికి గౌరవం తెచ్చిన ప్రతి అథ్లెట్ శ్రమను గుర్తిస్తూ రాబోయే ఈవెంట్లలో భారత బృందం మరిన్ని పతకాలతో స్వదేశానికి తిరిగి రావాలని మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

## కో-పైలట్‌కు 'తీవ్ర ఇస్లామిస్ట్ భావజాలం'..

# నెతన్యాహు సంచలన ఆరోపణలు!

కో-పైలట్ ఒమన్ జాతీయుడని ఇజ్రాయిల్ చెబుతోంది. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నెతన్యాహూ మాట్లాడుతూ.. భారత పైలట్‌పై దాడి చేసిన కో-పైలట్ "ఇస్లామిస్ట్ ఇండోక్ట్రినేషన్"కు గురయ్యాడని చెప్పారు. తీవ్రమైన ఇస్లామిక్ భావజాలాన్ని పదే పదే బోధించి, దానితో ప్రభావితం చేశారని అన్నారు. పైలట్ స్మిత్ మచ్చర్ కో-పైలట్ దాడికి గురైనప్పటికీ, రక్తమోడుతున్నప్పటికీ కాక్‌పిట్ తలుపులు తెరిచారు. దీంతో ప్రయాణికులు కాక్‌పిట్‌లోకి చేరి, కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలోని ఒక చిన్న ఎయిర్ పోర్టులో సుక్షితంగా విమానం ల్యాండైంది. ఈ ప్రమాదం నుంచి 180 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. గాయాలపాలైన స్మిత్ ప్రస్తుతం యూఏఈలో చికిత్స పొందుతున్నారు.

## ఫ్లైదుబాయ్ ఘటన.. పైలట్ స్మిత్ మచ్చర్ యూఏఈకి ఎయిర్‌లిఫ్ట్

కాగా, సహ పైలట్ జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ, కెప్టెన్ స్మిత్ మచ్చర్ అసాధారణ ధైర్యసాహసాలను ప్రదర్శించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు.

## వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి,

# మహేశ్ గౌడ్ కలిసి ఉంటారా?

వీళ్లు ఎన్ని రోజులు కలిసుంటారో వీళ్లకే తెలియదని ఎద్దేవా చేశారు. ఈయన పీసీసీ ప్రెసిడెంట్ గా ఉంటాడో లేదో ఆయనకు తెలియదని... ఆయన సీఎంగా ఉంటాడో లేదో ఈయనకు తెలియదని అన్నారు. మీ జోడీ, మీ పేర్లు చూసి జనాలు ఓట్లు వేసినట్టయితే... 2023 ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో 7 నియోజకవర్గాలుంటే ఒక్కటైనా గెలిచావా రేవంత్ రెడ్డీ? అని ప్రశ్నించారు..

## రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ

త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎల్ నినో పరిస్థితులు, చేపట్టాల్సిన ఉపశమన చర్యలపై సూచనలు స్వీకరించాలని నిర్ణయించారు. కరవు మండలాల ప్రకటనతో పాటు తగిన సాయం చేయాలని కేంద్రాన్ని కోరాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే దిల్లీకి వెళ్లి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదించాలని నిర్ణయించారు.

### ఈ అంశాలపై చర్చ జరిగే అవకాశం

ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. డిసెంబరులో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నిర్వహణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. కుటుంబ యజమాని మరణిస్తే రూ.5 లక్షల బీమా ఇచ్చే పథకాన్ని వచ్చే నెల 19న ఇందిరాగాంధీ జయంతి రోజున ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశముంది. పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్ఆర్ఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపైనా చర్చించే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేస్తుందని సమాచారం.

## 113 కేజీల గోల్డ్ స్మగ్లింగ్ కేసు

# నటి రన్యా రావుకు భారీ జరిమానా

రన్యా రావుకు రూ.89 కోట్ల జరిమానా విధించిన కస్టమ్స్ శాఖ- దుబాయ్ నుంచి బెంగళూరుకు బంగారం అక్రమ రవాణా చేసినట్లు ఆరోపణలు- ఏడాది కాలంలో 113 కిలోల బంగారం రవాణా చేసినట్లు డీఆర్ఐ గుర్తింపు దుబాయ్ నుంచి బెంగళూరుకు బంగారం అక్రమ రవాణా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నడ చిత్రసీమ నటి, మోడల్ రన్యా రావుకు మరో చిక్కు ఎదురైంది. అంతర్జాతీయ బంగారం స్మగ్లింగ్ కేసులో ఆమెకు కస్టమ్స్ శాఖ రూ.89 కోట్ల జరిమానా విధించింది. దీంతో కస్టమ్స్ చట్టం-1962 ప్రకారం ఈ జరిమానాను రన్యా రావు చెల్లించాల్సి ఉంటుంది.

### ఏడాది కాలంలో 113 కిలోల బంగారం

ఆ కేసును దర్యాప్తు చేసిన డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు, 2024 మార్చి 7 నుంచి 2025 ఫిబ్రవరి 18 మధ్య కాలంలో రన్యా రావుతో పాటు కేసులో నిందితులుగా ఉన్న మరికొందరు దుబాయ్ నుంచి బంగారం అక్రమ రవాణాలో పాల్గొన్నట్లు గుర్తించారు. దర్యాప్తులో వెలువడిన వివరాల ప్రకారం, నిందితులు దాదాపు ఏడాది కాలంలో 113 కిలోల బంగారాన్ని రవాణా చేయడంలో పాలుపంచుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసులో రన్యా రావుతో పాటు తరుణ్ కొండరాజు, సాహిల్ జైన్, భరత్ జైన్‌లను కూడా అరెస్టు చేశారు.

### ఇతర నిందితులకూ భారీ జరిమానా

రన్యా రావుకు రూ.89 కోట్ల జరిమానా విధించడంతో పాటు కేసులోని ఇతర నిందితులపైనా కస్టమ్స్ శాఖ భారీ మొత్తంలో జరిమానాలు విధించింది. సాహిల్ జైన్, భరత్ జైన్‌లకు చెరో రూ.53 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. తరుణ్ కొండరాజుకు రూ.49 కోట్ల జరిమానా విధించింది. ఆ మొత్తాలను కస్టమ్స్ చట్టం ప్రకారం నిర్దేశించిన విధానంలో చెల్లించాల్సి ఉంటుంది.

### షోకాజ్ నోటీసుల తర్వాత

తాజాగా జరిమానా ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు డీఆర్ఐ అధికారులు నిందితులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారికి విధించనున్న జరిమానాల గురించి ఆ నోటీసుల్లో వివరించారు. ఆ తర్వాత నిందితులు కస్టమ్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం నోటీసుల సమీక్షను కోరుతూ సంబంధిత కస్టమ్స్ అధికారిని ఆశ్రయించారు. నిందితుల వాదనలను అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు. విచారణ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం కస్టమ్స్ శాఖ తాజాగా జరిమానా ఉత్తర్వులు జారీ చేసింది. నిర్దేశించిన విధానంలో జరిమానా చెల్లించడంలో నిందితులు విఫలమైతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. వర్తించే నిబంధనల ప్రకారం జరిమానా మొత్తాన్ని వసూలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టవచ్చు. అవసరమైతే నిందితుల ఆస్తులను జప్తు చేయడం సహా తదుపరి వసూలు చర్యలు తీసుకునే అవకాశం

## లోకేశ్‌పై రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు.. ఇతర నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచన

మొదటి పేజి తరువాయి

కూడా ఎలాంటి స్క్రిప్ట్ లేకుండా సూటిగా, స్పష్టంగా సమాధానాలు ఇచ్చారని కొనియాడారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్‌లో రాజ్‌దీప్ సర్దేశాయ్.. మంత్రి లోకేశ్‌ను ముఖాముఖి ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ఏపీ అభివృద్ధి, జాతీయ రాజకీయాలు, ఇతర అంశాలపై పలు ప్రశ్నలు సంధించారు. ఇంటర్వ్యూ చివరలో రాజ్‌దీప్ మాట్లాడుతూ... మీరు అడగబోయే ప్రశ్నల జాబితా ముందే ఇవ్వండి అని అడగని నాయకులను ఇంటర్వ్యూ చేయడం ఎప్పుడూ సులభంగా ఉంటుందని అన్నారు. ఈ ఇంటర్వ్యూపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా నిన్న స్పందించారు. ఈ చర్చలో దేశం గురించి, రాష్ట్రం గురించి, పాలన గురించి, భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడినట్టు వెల్లడించారు. ఎలాంటి స్క్రిప్ట్ అవసరం లేకుండానే రాజ్‌దీప్ అడిగిన



అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. అందుకు రాజ్ దీప్ నేడు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఇంటర్వ్యూలో అడిగే ప్రశ్నలపై గతంలో నాయకులందరూ ఇలాగే ఉండేవారని, కానీ ఇప్పుడు అది చాలా అరుదుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇతర నేతలు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటారని భావిస్తున్నాను అంటూ రాజ్‌దీప్ మంత్రి లోకేశ్ కు కితాబిచ్చారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు - హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తాం: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా అర్వపల్లిలో లబ్ధిదారులకు చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేశారు. బీసీ వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తెచ్చేందుకు కట్టుబడి ఉన్నామని చంద్రబాబు తెలిపారు. 45 ఏళ్లుగా టీడీపీకి వెన్నెముకగా ఉన్న బీసీలకు న్యాయం చేస్తామని చెప్పారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. రిజర్వేషన్లు రానీయకుండా వైఎస్సార్సీపీ చాలా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. "పేదరికాన్ని ఆర్థిక కోణంలో కాకుండా మానవీయ కోణంలో చూస్తున్నాం. ఏపీలో ఇచ్చే పింఛన్ ప్రపంచంలో ఎక్కడా ఇవ్వడం లేదు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంచాం. పేదల జీవన ప్రమాణాన్ని పెంచే దిశగా పనిచేస్తున్నాం. గడిచిన రెండేళ్లుగా ప్రతి వ్యక్తికి, ప్రతి కుటుంబానికి సాధికారిత తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నాం. నాలుగో శనివారం ప్రజల ఆరోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టు నిర్వహిస్తున్నాం. పేదల సేవలో పాల్గొనటమే నాకు ముఖ్యం. డ్వాక్రా సంఘాలను శక్తిమంతమైన మహిళలుగా తయారుచేస్తున్నాం. 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేస్తున్నాం. రాష్ట్రంలో మత్స్యకారులు, ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం." - చంద్రబాబు, ముఖ్యమంత్రి

ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాం : వచ్చే ఏడాది మార్చి నాటికి పోలవరం ఫేజ్-1 పూర్తిచేసి కృష్ణా నదికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను రూ.35,000 కోట్లు ఖర్చు పెట్టి పూర్తి చేస్తామన్నారు. సంకల్పంతో ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నట్లు చెప్పారు. దీంతో రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని వెల్లడించారు. హంద్రీనీవా ఫేజ్-1 పనులు పూర్తిచేసి కరవు ప్రాంతంలో రిజర్వాయర్లు నింపామని వివరించారు. మార్కాపురం కరవు ప్రాంతం ఎప్పటికీ బాగుపడదని అనుకున్నారని చెప్పారు. 30 ఏళ్లకు ముందు వెలిగొండకు తానే శంకుస్థాపన చేశానని, తానే ఫేజ్-1 పూర్తి చేశానని తెలిపారు. శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవస్వామికి కృష్ణమ్మ జలాలు తీసుకొచ్చామని అన్నారు. "పోర్టులు, హార్బర్‌లు, ఎయిర్‌పోర్టులు పూర్తిచేస్తున్నాం. రాయలసీమను రతనాలసీమ చేస్తామని చెప్పాం చేసి చూపిస్తున్నాం. సిమెంట్ రోడ్లు వేస్తాం, పంచాయతీ రోడ్లు బాగు చేస్తాం. గత ప్రభుత్వం గుంతలు తవ్వింది, మేము పూడుస్తున్నాం. ఎక్కడైనా గుంతలు కనిపిస్తే అధికారులే బాధ్యత వహించాలి. ఎక్కడ చూసినా గుంతలు లేని రహదారులు కనపడాలి. అత్యవసరం కింద రోడ్డు డాక్టర్‌ను తీసుకొస్తున్నాం. రోడ్డుపై గుంతలు కనిపిస్తే వెంటనే పూడ్చేలా ఏర్పాట్లు. సంక్షేమంతో సామాజిక భద్రత అభివృద్ధితో సంపద సృష్టి సాధ్యం. సుపరిపాలనతో నాణ్యమైన, మెరుగైన జీవనం తథ్యం. అభివృద్ధిలో పోటీతత్వం ఉండాలి కుట్రలు కాదు." - చంద్రబాబు, ముఖ్యమంత్రి గత వైఎస్సార్సీపీ సర్కార్ లో



పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయారని, కూటమి ప్రభుత్వంలో వారంతా ఏపీకి క్యూ కడుతున్నారని చంద్రబాబు అన్నారు. రేపల్లెకు వస్తే కొత్త టానిక్ తీసుకున్నంత బలంగా ఉందన్నారు. 'మీ నమ్మకమే మాకు వెయ్యి ఏనుగుల బలం' అని తెలిపారు. ప్రజల దెబ్బకు రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా పోయిందని చెప్పారు. ప్రజల దెబ్బతో జగన్ అలిగాడని అసెంబ్లీకే రానంటున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజలే తమకు ప్రతిపక్షమని వివరించారు. ఇటీవల కొన్ని సర్వేల్లో చూశామని, వైఎస్సార్సీపీ గ్రాఫ్ పడిపోతోందని సీఎం వ్యాఖ్యానించారు. 'చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నా. ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకుంటూ పనిచేస్తున్నా. గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. ఈ సందర్భగా అనగాని సత్యప్రసాద్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. భూసమస్యలను అనగాని శాశ్వతంగా పరిష్కరిస్తున్నారని' చంద్రబాబు వివరించారు.

## బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?

మొదటి పేజి తరువాయి

సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సింగరేణి బొగ్గును వినియోగించుకునేలా ఈ ప్లాంట్‌కు ఎందుకు రూపకల్పన చేయలేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా ఎండగట్టారు. రాహుల్ గాంధీ రాజ్యాంగబద్ధమైన సంస్థలపై, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌పై అనుచిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మార్పు అనేది ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందే తప్ప, రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. శివుడు,



రాముడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, వాటిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై, బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతాల వారీగా ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని, తొలగించిన ఓట్లను (మరణించిన వారు, అక్రమ చొరబాటుదారులు) తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు తథ్యమని, తమ పార్టీ ఓట్లను దొంగిలించదని, కేవలం ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?

మొదటి పేజి తరువాయి

ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (చీ×రూ)లో ఈశాన్య రుతుపవనాల అంచనాకు సంబంధించి వివిధ శాఖల ప్రతినిధులతో ఒక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎండీ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర, తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ చంద్రమోహన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈశాన్య రుతుపవనాలకు సంబంధించి ఐఎండీతో కలిసి చెన్నై వాతావరణ శాఖ ఇలాంటి సమావేశాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమంలో ఐఎండీ చీఫ్ మహాపాత్ర కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15- 21 మధ్య ప్రారంభమయ్యే ఛాన్స్ ఉంది. అదే సమయంలో నైరుతి రుతుపవనాలు మరో 2-3 రోజుల్లో ముగియనున్నాయి. ఈశాన్య రుతుపవనాల కాలంలో దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, దక్షిణ కేరళలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ నెలలో దక్షిణ తమిళనాడు, ఉత్తర తమిళనాడులోని కొన్ని ప్రాంతాలు, కేరళలోని కొండ ప్రాంతాల్లో సాధారణ లేదా సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. నవంబర్ చివరి వరకు ఎల్ నినో ప్రభావం బలంగా ఉంటుంది. రుతుపవనాల సమయంలో దక్షిణ ద్వీపకల్పంలోని చాలా ప్రాంతాలలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం చాలా బలంగా ఉంది. ఇది నవంబర్ చివరి వరకు బలంగా ఉండి, ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పడుతుంది. అయితే ఈ ఎల్ నినో ప్రభావం 2027 మార్చి వరకు కొనసాగవచ్చు." అని మహాపాత్ర వ్యాఖ్యానించారు.

### 'ఆ ప్రాంతాల్లో తుపాను ప్రభావం తక్కువ'

ప్రస్తుతం ఎల్ నినో తటస్థ స్థితిలో ఉందన్నారు ఐఎండీ చీఫ్ మహాపాత్ర. అయితే రాబోయే కొద్ది నెలల్లో పాజిటివ్ దశకు మారుతుందని అంచనా వేశారు. తుపానుల దక్షిణ దిశగా ఏర్పడతాయని పేర్కొన్నారు. దీంతో దక్షిణ ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ వంటి దక్షిణ ప్రాంతాలపై తుపాను ప్రభావం తక్కువగా ఉంటుందన్నారు. వాతావరణ పరిస్థితులపై 2021 నుంచి ఐఎండీ కచ్చితమైన అంచనాలను వేస్తోందని చెప్పారు. 20162020 కాలంలో వాతావరణ శాఖ అంచనాల్లో లోపం 7.9 శాతంగా ఉండగా, 20212025 కాలంలో అది 2.2 శాతానికి తగ్గిందని గుర్తు చేసుకున్నారు. ఇది అంచనాల కచ్చితత్వంలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తుందని అన్నారు.

### అలా చేయడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించొచ్చు : చంద్రమోహన్

ప్రకృతి వైపరీత్యాలను మనం పూర్తిగా నివారించలేకపోయినప్పటికీ సరైన స్పందన, ముందస్తు జాగ్రత్తల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ చంద్రమోహన్ అభిప్రాయపడ్డారు. సమీకృత ప్రణాళిక, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వివిధ రంగాల ఉమ్మడి కృషి కారణంగా గతంతో పోలిస్తే తమిళనాడులో విపత్తుల తీవ్రత క్రమంగా తగ్గిందని గుర్తు చేశారు. రుతుపవనాల సన్నద్ధత చర్యలకు వాతావరణ సూచనలే ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. గత 150 ఏళ్లలో భారత వాతావరణ శాఖ తన సూచనా సామర్థ్యాలను ఎంతో మెరుగుపరుచుకుందన్నారు. ముఖ్యంగా ఇప్పుడు గ్రామ స్థాయి వరకు కూడా కచ్చితమైన




వాతావరణ సమాచారాన్ని అందించే స్థాయికి చేరుకుందని కొనియాడారు. "తమిళనాడు డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఏజెన్సీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,400 ఆటోమేటిక్ వర్షమాపక యంత్రాలను, 100కు పైగా ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఈ ఏడాది మరో 1,000 వర్షమాపక యంత్రాలను ఏర్పాటు చేయనున్నాం. అలాగే భవిష్యత్తులో ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఒక వర్షమాపక యంత్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఈ సాంకేతికత సహాయక, పునరావాస చర్యలను ముందుగానే ప్రణాళిక చేసుకోవడంలోనూ, ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలోనూ ఉపయోగపడుతుంది. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు తమిళనాడు సీఎం విజయ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. " అని చంద్రమోహన్ స్పష్టం చేశారు.

## 9వ తరగతి పాఠ్యపుస్తకంలో కీలక మార్పులు- కొత్తగా ఆదాయపు పన్ను లెక్కలు, పురాతన దేవాలయాల చరిత్ర!

**తొలిసారిగా 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంగా పర్సనల్ ఇన్‌కంటాక్స్- కొత్త పన్ను విధానంలోని శ్లాబ్స్ ఆధారంగా టాక్స్ లెక్కించే విధానంపై వివరణ- 1000-1700జు జజు నాటి ఆలయాల ప్రాముఖ్యతను సిలబస్‌లో చేర్చిన**

ఢిల్లీ : విద్యార్థులకు చిన్న వయసు నుంచే ఆర్థిక నిర్వహణపై అవగాహన కల్పించేలా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 9వ తరగతి పాఠ్య పుస్తకాల్లోని సిలబస్‌లో కీలక మార్పులు చేసింది. తొలిసారిగా 9వ తరగతి నుంచే వ్యక్తిగత ఆదాయ పన్ను (పర్సనల్ ఇన్‌కం టాక్స్) టాపిక్‌ను చేర్చింది. పన్నులను నిజాయతీగా, నిర్దిష్ట సమయంలోగా చెల్లించడం ప్రతి పౌరుడి ముఖ్యమైన బాధ్యత అనే సందేశాన్ని కూడా పాఠ్యపుస్తకంలో ప్రస్తావించింది . 'అండర్‌స్టాండింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్- పార్ట్ 2) పేరుతో రూపొందించిన 9వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకాన్ని మంగళవారం రోజు విడుదల చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు 6 నెలల తర్వాత ఈ పుస్తకం అందుబాటులోకి వచ్చింది. ఈ పుస్తకంలోని మొదటి భాగాన్ని జూన్ నెలలోనే విడుదల చేశారు. మరోవైపు క్రీస్తు శకం 1000 నుంచి 1700 మధ్యకాలంలో భారతీయ దేవాలయాల ప్రాముఖ్యంపైనా ప్రత్యేక ఛాప్టర్‌ను తీసుకొచ్చింది.

### కొత్త పన్ను విధానంలోనే టాక్స్ టాపిక్

వాస్తవానికి ఇన్‌కం టాక్స్ అనేది కాస్త క్లిష్టమైన సబ్జెక్ట్. ఆదాయాన్ని బట్టి ఎంత పన్ను పడుతుంది, తగ్గింపులు, మినహాయింపులు ఎలా ఉంటాయి, టీడీఎస్, టీసీఎస్, టాక్స్ ఫైలింగ్, రిఫండ్ ఇలా చాలా అంశాలు ఉంటాయి. కానీ ఇప్పుడు 9 వ తరగతి నుంచే విద్యార్థులు దీని గురించి తెలుసుకోనున్నారు. ఇక 9వ తరగతి విద్యార్థులు మొదటిసారిగా వాస్తవ పన్ను శ్లాబుల ఆధారంగా ఆదాయ




పన్ను ఎలా లెక్కించాలో నేర్చుకునే అవకాశం పొందుతున్నారని చీజజు=ు చీఫ్ దినేశ్ ప్రసాద్ సక్లానీ తెలిపారు. ఇక్కడ కొత్త ఆదాయ పన్ను విధానంలోని టాక్స్ శ్లాబులను టేబుల్ రూపంలో ఇచ్చారు. వాటి ఆధారంగా ఒక వ్యక్తి చెల్లించాల్సిన పన్నును ఎలా లెక్కించాలో దశలవారీగా వివరించారు. అయితే పాత పన్ను విధానం గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం. ప్రస్తుతం పాత, కొత్త రెండు రకాల పన్ను విధానాలు అమల్లో ఉన్నాయి. కానీ 2023, ఏప్రిల్ 1 నుంచే కొత్త పన్ను విధానాన్ని డిఫాల్ట్‌గా మార్చారు. అవసరమైతే పాత పన్ను విధానానికి మారొచ్చు. డబ్బును నిర్వహించే ప్రయాణం చిన్నతనం నుంచే ప్రారంభమవుతుందని 'మేనేజింగ్ యువర్ పర్సనల్ ఫైనాన్సెస్' అనే అధ్యాయంలో వివరించారు. ఇక్కడ డబ్బును సమర్థంగా నిర్వహించడం అంటే ఎక్కువ సంపాదించడం మాత్రమే కాదని, ఖర్చు చేయడం, పొదుపు, పెట్టుబడులు, రిస్క్ నుంచి రక్షణ, బాధ్యతాయుతంగా లోన్లు తీసుకోవడం, పన్నులు చెల్లించడం వంటి అంశాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడం కూడా అందులో భాగమేనని ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ పుస్తకంలో ఆర్థిక నిర్వహణకు సంబంధించిన 'పిల్లర్స్ ఆఫ్ పర్సనల్ ఫైనాన్స్' అనే విభాగాన్ని కూడా చేర్చారు. దీంట్లో ఆదాయం (సంపాదన), బడ్జెటింగ్ (ఖర్చుల్ని ప్లాన్ చేసుకోవడం), పొదుపు (సేవింగ్స్), పెట్టుబడులు (సంపద సృష్టి కోసం), రక్షణ- రిస్క్ మేనేజ్మెంట్ వంటి అంశాలను వివరించారు. చిన్న వయసులోనే పెట్టుబడులు ప్రారంభించడం వల్ల కలిగే ప్రయోజనాలను 'పవర్ ఆఫ్ ఎర్లీ ఇన్వెస్ట్‌మెంట్స్' అనే ఛాప్టర్‌లో ప్రస్తావించారు. ఇందులో భాగంగా పెట్టుబడుల కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బాండ్లు, స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్ వంటి ఆప్షన్ల గురించి వివరించింది.

### పురాతన కాలంలో దేవాలయాల ప్రాముఖ్యంపైనా!

రెసిస్టెన్స్ అండ్ రెసిలియెన్స్ (1000- 1700 జజు) అనే అధ్యాయంలో టెంపుల్స్: ది రెసిలెయెన్స్ ఆఫ్ సేక్రెడ్ సైట్స్ పేరుతో ప్రత్యేక విభాగాన్ని చేర్చారు. ఇక్కడ క్రీస్తు శకం 1000 నుంచి 1700 మధ్య కాలంలో దేవాలయాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆ సమయంలో దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలుగానే కాకుండా, రాజకీయం, ఆర్థిక, సామాజిక రంగాల్లో కూడా ఎలా అత్యంత కీలకంగా ఉండేవో వివరించారు. దీని గురించి కూడా 9వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకంలోనే పేర్కొన్నారు. అప్పట్లో పాలకులు ఆలయాలకు విరాళాలు అందించడం ద్వారా తమ రాజకీయ అధికారాన్ని బలపర్చుకునేవారని ఇందులో వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ఆలయ దేవతలను రాజ్యం, ప్రజలకు రక్షకులుగా భావించేవారని కూడా ఈ ఛాప్టర్‌లో వివరించారు. ఇంకా అప్పటి నుంచే ఆలయాలు భూముల్ని నిర్వహించడం, స్థానిక వ్యాపారులకు రుణాలు ఇవ్వడం, స్థానికంగా పన్నులు వసూలు చేయడం వంటి విధుల్ని నిర్వహించేవి. శిల్పులు, నృత్యకారులు, పూజారులు, సంగీత కళాకారులకు ఉపాధి కల్పించేవి.

## ఎల్ఐసి ఏజెంట్ల పరిష్కార వేదిక లియాఫీ

## - ఏజెంట్ల సమస్యల పరిష్కారంలో రాజీ లేని పోరాటం

ఫోటో: మాట్లాడుతున్న బ్రాంచ్ మేనేజర్ వైకుంఠం

డెవలప్మెంట్ ఆఫీసర్ తిమ్మారెడ్డికి సన్మానం చేస్తున్న దృశ్యం





ఎమ్మిగనూరు,శివసూర్య,అక్టోబర్ 2:ఎల్ఐసి ఏజెంట్ల పరిష్కార వేదిక లియాఫీ పని చేస్తుందని, ఏజెంట్ల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తుందని లియాఫీ జోనల్ డివిజన్ బ్రాంచ్ నాయకులు రమేష్, ఆంధ్రయ్య ,వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జయన్న, హరినాథ్ , వీరేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఎల్ఐసి కార్యాలయంలో లియాఫీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సందర్భంగా పట్టణంలో ఎల్ఐసి ఏజెంట్లు బైక్ ర్యాలీగా వెళ్లి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎల్ఐసి కార్యాలయంలో లాల్ బహుదూర్ శాస్త్రి గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా బ్రాంచ్ మేనేజర్ వైకుంఠం, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్, ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఫాతిమా, సీనియర్ డెవలప్మెంట్ ఆఫీసర్ పాటిల్ తిమ్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఏజెంట్ల సమస్యల పరిష్కారంలో లియాఫీ చేస్తున్న కృషిని అభినందించారు. లియాఫీ డే ను పురస్కరించుకొని ఏజెంట్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. లియాఫీ ఎమ్మిగనూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్రాంచ్ టాపర్లకు, లియాఫీ డివిజన్ జోనల్ నాయకులకు, బ్రాంచ్ మేనేజర్ వైకుంఠం, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్లు పి తిమ్మారెడ్డి, మధుసూదన్, డాక్టర్ ఫాతిమాకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏజెంట్లకు విందుకు కార్యక్రమాన్ని సీనియర్ ఏజెంట్ రాజగోపాల్ శెట్టి, అల్పాహారం విందును మరో సీనియర్ ఏజెంట్ సుభాన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లియాఫీ నాయకులు అనంత రామన్న బురళి, ప్రసాద్, మల్లికార్జున గౌడ్, జెకె శివ రాముడు, ప్రభాకర్, అబ్దుల్ గఫూర్ , సత్య రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ నీటి కొరత ఏర్పడిన స్పందన లేని

## స్పందించని పంచాయతీ కార్యదర్శిని తొలగించాలి....

ఉప సర్పంచ్ పి.సుధాకర్పి ఎస్ యు నాయకులు సురేష్.






నందవరం,శివసూర్య, అక్టోబర్ 2:నందవరం మండలం పూలచింత గ్రామంలో గత నాలుగు రోజుల నుండి గ్రామంలో ఎస్సి బీసీ కాలినిలో నీటి కొరతతో ఏర్పడి వేసవి కాలం కావడం తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదురు కుంటున్నారని గత వారం క్రితం ప్రజలు వార్తలు రూపంలో తెలపడం జరిగింది. పంచాయితీ అధికారులు నీటి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలపడం జరిగింది గ్రామంలో మరల నీటి సమస్యలు తలెత్తుతున్నాయి.అదే మా గ్రామంలో సర్పంచ్ ఇంటి దగ్గర ఉన్న ఓవర్ ట్యాంక్ ద్వారా రోజు మరిచి రోజు బీసీ,ఓసి లకు నీళ్లు వదులుతున్నారని పంప్ హౌస్ నుండి వచ్చే పైప్లైన్ ద్వారా నీళ్లు ఈ ఓపెన్ ట్యాంక్ నుండే ఓవర్ ట్యాంక్ వెళ్తున్నాయని ఈ ఓపెన్ బ్యాంకు వచ్చే నీళ్లు ఎస్సీలకు బీసీలకు ట్యాంకులో నీళ్లు ఉన్నప్పటికీ గత నాలుగు రోజుల నుండి నీళ్లు ఎస్సీలకు బీసీలకు వదలడం లేదని నీటి సమస్యపై గ్రామ అధికారులకు ఫోన్లు చేస్తే కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా పంచాయతి అధికారులు ఉన్నారని మా గ్రామంలో ఇష్ట రీతిగా ఎవరు పడితే వారు వాటర్ వాల్స్ తిప్పుకుంటున్నారని గత నెల నుండి ఇప్పటివరకు వాటర్ లైన్ ఎవరో కూడా పెట్టకుండా పంచాయతీ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని అదేవిధంగా గ్రామంలో బోర్ పాయింట్స్ వున్నా చోట నీటి గుమ్మలు ఏర్పాటు చేయాలని గ్రామంలో వీధిలైట్స్ కొన్ని వీధులు చీకటమయంలో ఉన్నాయని గ్రామంలో అధికారులకు తెలిపిన కూడా గ్రామినీటి సమస్యపై నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని2025-2026 సంబంధించి అంబేద్కర్ జయంతి పంచాయతీరాజ్ శాఖ దినోత్సవం వంటి స్పెషల్ గ్రామ సభ నిర్వహించాలని రూల్స్ ఉన్నప్పటికీ గ్రామంలో కనీసం దండోర వేయించకుండా సచివాలయం ఫోటో కొట్టి గ్రామసభ జరిగినట్టు చేస్తున్నారని ఇలాంటి కార్యదర్శి తొలగించాలని ఉప సర్పంచ్ సుధాకర్ పి ఎస్ యు నాయకులు సురేష్, వినోద్ డిమాండ్ చేశారు. గ్రామంలో అధికారులు నాయకులు నిష్పక్షపాతంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించాలని లేని పక్షాన గ్రామ ప్రజలతో జిల్లా కలెక్టర్ గారికి తెలుపుతామని తెలియజేశారు.

## ఎమ్మెల్యే బివి కు ఎపియుడబ్ల్యుజే వినతి



**ఎమ్మిగనూరు,శివసూర్య,అక్టోబర్ 2: ఇండియన్ జర్నలిస్టు యూనియన్( ఐజేయు ) పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఎపియుడబ్ల్యుజే ) రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాలు మేరకు ఎమ్మిగనూరు ఎపియుడబ్ల్యుజే తాలూకా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా బివి జయ నాగేశ్వర రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండలంలోని కోటేకల్ గ్రామంలో ఎమ్మెల్యే బివి ను ఎమ్మిగనూరు తాలూకా ఎపియుడబ్ల్యుజే అధ్యక్షుడు బి శ్రీనివాస నాయుడు, తాలూకా ప్రదాన కార్యదర్శి చిన్నఆకుల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు బాష కలిసి 12 డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల హక్కులు పరిరక్షణ,హక్కుల సాధన కోసం గాంధీ జయంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు కు సమస్యల దృష్టికి తీసుకేల్లామ్ . జర్నలిస్టుల కి ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణం, ప్రమాద బీమా, భద్రత, పెన్షన్ తోపాటు ఇతర సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే బివి జర్నలిస్టులు సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజే వర్కింగ్ ప్రెసిడెంట్ వి రామక్రిష్ణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈరన్న, నాయకులు ఎల్లయ్య ఆచారి,అనిల్ కుమార్, హరీ, సి ఈరన్న ,రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.**

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర లక్ష్యం సాధ్యం

పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు,శివసూర్య,అక్టోబర్ 2:- ప్రజలు పరిశుభ్రతను తమ జీవన విధానంలో భాగంగా చేసుకుని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా స్థాయి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రస్థాయిలో జిల్లాకు 5 అవార్డులు లభించాయని, అయితే దీనితో సంతృప్తి చెందకుండా వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వచ్చే ఏడాది రాష్ట్రస్థాయిలో 10కి పైగా అవార్డులు సాధించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు...స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నీటి భద్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు నో చెప్పడం, మొక్కలు నాటడం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా నాలుగు వారాలపాటు విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పబ్లిక్ టాయిలెట్లు తదితర ప్రజా ప్రదేశాలతో పాటు చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రోజుకు 100 కిలోలకుపైగా వ్యర్థాలను ఉత్పత్తి చేసే బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించి, అక్కడే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెసింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను జిల్లాలోనూ విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ (చాలా ఏళ్లుగా పేరుకుపోయిన చెత్త కుప్పలు) ను దశలవారీగా తొలగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు లెగసీ వేస్ట్‌ను తొలగించాల్సి ఉందని, ఈ ప్రక్రియను డిసెంబర్ నాటికి, గరిష్ఠంగా వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాలు నిర్దేశించుకున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రస్తుతంలో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల నిర్వహణకు ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీస్, 15 మెగావాట్ల సామర్థ్యంతో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే 'వేస్ట్ టు వెల్త్' ప్లాంట్, అలాగే సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటి వద్ద వ్యర్థాల సేకరణ నుంచి రీసైక్లింగ్, ప్రాసెసింగ్ వరకు ఎండ్ టు ఎండ్ వ్యర్థ నిర్వహణ వ్యవస్థను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు....ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ప్రజల భాగస్వామ్యం, ప్రవర్తనలో మార్పు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు పూర్తిస్థాయిలో విజయవంతం కావని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని మాత్రమే కాకుండా ఇంటి పరిసరాలు, వీధులు, బహిరంగ ప్రదేశాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ పిలుపునిచ్చారు..పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత బాధ్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగం, కాలుష్యం వల్ల పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని, భవిష్యత్ తరాలకు ఆస్తులతో పాటు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు పర్యాటక అభివృద్ధికి కూడా దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా కృషి చేసి అవార్డులు అందుకున్న వారందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు..హంద్రీ నదిలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను శుభ్రం చేసేందుకు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ఇప్పటికే కేసీ కెనాల్ పరిధిలో పరిశుభ్రత చర్యలు చేపట్టామని, శుద్ధవాగును కూడా శుభ్రపరిచేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే కర్నూలు నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దగలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న 'స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర' కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్యంపై ప్రజల్లో మరింత అవగాహన, భాగస్వామ్యం పెరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటూ పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంతో పోలిస్తే నగరంలోని రోడ్లు, పార్కులు తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత గణనీయంగా మెరుగుపడుతోందన్నారు. గతంలో చెత్తపై పన్ను విధించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తపై పన్నును తొలగించి 'చెత్త నుంచి సంపద' సృష్టించే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక ప్రత్యేక థీమ్‌ను ఎంపిక చేసుకుని కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ లో కర్నూలు జిల్లాకు ఐదు అవార్డులు రావడం సంతోషకరమన్నారు.. కర్నూలు నగర విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున శానిటేషన్ సిబ్బందిని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, సిబ్బంది సంఖ్యను పెంచడం ద్వారా సమస్యను అధిగమించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. చెత్త సేకరణ కోసం 93 క్లాప్ ఆటోలు అందుబాటులోకి రావడంతో గతంలో ఎదురైన ఇబ్బందులు కొంతవరకు తగ్గాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రులకు పెద్ద సంఖ్యలో రోగులు, వారి సహాయకులు వస్తుండటంతో అక్కడ పరిశుభ్రతను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంలో ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నగరంలో మొక్కలు నాటేందుకు కమిషనర్ ఆధ్వర్యంలో మొక్కలను అందుబాటులోకి తీసుకువచ్చి, ఇళ్ల వద్ద నాటుకునే వారికి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రజలు తీసుకోవాలన్నారు. ప్రజలు, అధికారులు, ప్రభుత్వం సమష్టిగా పనిచేసినప్పుడే కర్నూలు నగరంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచి స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దగలమని ఎమ్మెల్యే తెలిపారు.. కర్నూలు నగరానికి నడిబొడ్డున హంద్రీ నదిలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తదితర వ్యర్థాల కారణంగా ప్రజలకు, పర్యావరణానికి ఇబ్బందులు కలగకుండా శుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు...అనంతరం కర్నూలు జిల్లాలో పారిశుద్ధ్యం, స్వచ్ఛత, పరిశుభ్రత నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వివిధ విభాగాలు, సంస్థలు, వ్యక్తులకు జిల్లా స్థాయిలో 64 ూూూూ అవార్డులను కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే అందించారు..కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రావు, డిఈఓ సుధాకర్, ఆర్ఐఓ లాలప్ప, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి విజయ, మెప్మా పిడి శ్రీనివాసులు, ఎపిఎస్ఆర్టిసి ఆర్ఎమ్ శ్రీనివాసులు, అడిషనల్ డిఎమ్‌హెచ్ఓ డా.భాస్కర్ రాజు, తదితరులు పాల్గొన్నారు..



## కౌతాళం లో అధికారుల నిర్లక్ష్యం-

## గాంధీ జయంతి రోజున కూడా మాంసం అమ్మకాలు

ప్రభుత్వ ఆదేశాలు గాలికి.. కౌతాళం లో నిబంధనలు తుంగలోకి





కౌతాళం ప్రతినిధి శరణ బసవ, అక్టోబర్ 2 (శివ సూర్య న్యూస్)మహాత్మా గాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా మాంసం విక్రయాలపై ప్రభుత్వ నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ, కౌతాళం మండల కేంద్రంలో నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కారు. అధికారులు పట్టించుకోకపోవడాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు యథేచ్ఛగా దుకాణాలు తెరిచి, చికెన్, మటన్‌ను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను దోచుకున్నారు.రహస్యంగా, బహిరంగంగా మాంసం అమ్ముతున్నా స్థానిక పంచాయతీ, మున్సిపల్ అధికారులు కనీసం తనిఖీలు చేయకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

---గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ఏపీయూడబ్ల్యూజే సభ్యులు



మెళియాపుట్టి, శివ సూర్య, అక్టోబర్ 02: వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే శ్రీకాకుళం జిల్లా పాతపట్నం శాఖ డిమాండ్ చేసింది. ఐజేయూ పిలుపు మేరకు గాంధీ జయంతిని "వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్స్ డే"గా నిర్వహించారు. ఈ సందర్భంగా పాతపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న మీడియా రంగాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో పాతపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోలాకి వెంకటరమణ, ఆధ్వర్యంలో కట్టా మోహన్, కే. రవికుమార్, రావాడ అశోక్, కొంచాడ కృష్ణ భగవాన్, కోట్నీ శ్రీనివాసరావు, సంతోష్ పట్నాయక్, ఆర్.ఎల్. సంతోష్ కుమార్, గోవింద్, అనిల్ కుమార్ ఏపీయూడబ్ల్యూజే జిల్లా స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గుడిమెట్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు గుర్తుగా 'సేవా సంకల్ప్ అభియాన్'

--'సేవా మేరా యోగదాన్'లో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఎంజీఆర్

--పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



మెళియాపుట్టి, శివ సూర్య,అక్టోబర్ 02:భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్ -- సేవా మేరా యోగదాన్' కార్యక్రమంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలో



శాసనసభ్యులు మామిడి గోవిందరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవతో పాటు సామాజిక బాధ్యతను చాటే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు భూమి పూజ చేసిన దేశాయ్ మాధవరావు



నందవరం శివసూర్య, అక్టోబర్ 2:నందవరం మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం నుండి పూలచింత రోడ్డుకు వెళ్ళాలి అంటే ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతుండడంతో మాజీ మార్కెట్ చైర్మన్ మాధవరావు దేశాయ్ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి దృష్టి తీసుకువెళ్లి ఈ రోడ్డులో వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని బీరప్ప దేవాలయం నుండి వంకగడ్డ ఆంజనేయస్వామి దేవాలయం వరకు అప్పటికే సిసి రోడ్డు నిర్మించామని ఒక 70 మీటర్లు మాత్రమే మిగిలి ఉందని ఎమ్మెల్యే బీవీ జయనాసిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి రోడ్డును వేయాలని అధికారులను ఆదేశించారు అందులో భాగంగానే శుక్రవారం దేశాయ్ మాధవరావు ఆధ్వర్యంలో ముళ్ళకంపలను తొలగించి అధికారులు ఎంపీడీవో పుల్లయ్య, పిఆర్ఏఈ నరసింహులు, సమక్షంలో భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 36 బూతు ఇంచార్జ్ తెలుగు ఈరన్న, సి శ్రీనివాసులు, సి వెంకటేష్, డీలర్ మల్లికార్జున, నరసింహులు,వడ్డే మురళి, బి శివరాముడు, నజీర్,

## సేవామేర యోగ్ దాన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన మండల అధ్యక్షుడు కాసిం వలి



నందవరం,శివసూర్య,అక్టోబర్ 2:సేవ మేర యోగ్ దాన్ మొక్కలు నాటే కార్యక్రమం మాచాపురం గ్రామంలోని స్వర్ణ గ్రామం సచివాలయం దగ్గర శుక్రవారం సేవామేర యోగ్ దాన్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఎస్ కాసిం వలి ఆధ్వర్యంలో



దాదాపుగా 50 మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో మాచాపురం గ్రామ టిడిపి యువ నాయకుడు ఎస్ బడేసాబ్ వలి ఎస్ సద్దాం హుస్సేన్ గారు గ్రామ అధ్యక్షుడు రంజాన్ మాబు హుస్సేన్ ఖాదర్ దేశయ్ శీను గారు జగ్జీవన్, బొడ్డన్న ,దేవసాయం, ప్రవీణ్, సుభాష్ ,తేజ ,నాగేష్ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది

## 30 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ నిధులతో సీసీ రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణం



మెళియాపుట్టి, శివ సూర్య, అక్టోబర్ 02: ఎల్.ఎన్.పేట మండలం పెద్దకొల్లివలస పంచాయతీ పరిధిలోని మోదుగవలస కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్



ప్రభుత్వ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ఎదీ+ =ూవీ + నిధుల నుంచి మంజూరైన ఈ పనులలో భాగంగా, మోదుగవలస కాలనీలోని 5 ౨ా కాలువ నుంచి అరసాడ రాములు ఇంటి వరకు సీసీ రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మించనున్నారు. ఈ నిర్మాణం ద్వారా స్థానిక ప్రజలకు రాకపోకలు సౌకర్యవంతం కావడంతో పాటు, కాలువ ద్వారా వచ్చే వరద నీరు గ్రామంలోకి రాకుండా నివారించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యంబారంలో రూ.22 లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు

---పల్లె పండుగ 3.0లో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే





మెళియాపుట్టి, శివ సూర్య,అక్టోబర్ 02: ఎల్.ఎన్.పేట మండలం యంబారం గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె పండుగ-3.0 కార్యక్రమంలో భాగంగా రూ.22 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నిధుల సహకారంతో యంబారం పంచాయతీ పరిధిలోని బొడ్డవలస గ్రామంలో:---రూ.9 లక్షలతో మెయిన్ రోడ్డు నుండి బరియల్ గ్రౌండ్ వరకు నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.---రూ.8 లక్షలతో బీటీ రోడ్డు నుండి గుండాలమ్మ తల్లి గుడి వరకు నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.--రూ.5 లక్షలతో బీటీ రోడ్డు నుండి వాటర్ ట్యాంక్ వరకు చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...., గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి: వైసీపీ నాయకుల డిమాండ్

నేడుకౌతాళంలో వైసీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

తహశీల్దార్, అగ్రికల్చర్ ఆఫీసర్ కార్యాలయాలకు మెమోరాండం



కౌతాళం ప్రతినిధి శరణ బసవ,అక్టోబర్ 2 (శివ సూర్య న్యూస్)మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం (నేడు) మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు ఏకంబర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం కౌతాళం కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక రైతులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లనున్నారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయం మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ (వ్యవసాయ అధికారి) కార్యాలయాల అధికారులకు వినతిపత్రాలు (మెమరాండం) సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. "ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక పార్టీ కార్యక్రమంగా చూడవద్దు. ఇది మన కౌతాళం మండల రైతాంగ భవిష్యత్తుకు సంబంధించిన సమస్య. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలన్నీ ఎండిపోయి, పెట్టుబడులు కూడా రాక రైతులు తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయారు. కాబట్టి, ఏ ఒక్క రాజకీయ పార్టీకో పరిమితం కాకుండా, కౌతాళం మండలంలోని ప్రతి ఒక్క రైతు సోదరుడు, వ్యవసాయ కూలీలు స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఈ ర్యాలీకి మద్దతు తెలపాలి" అని విజ్ఞప్తి చేశారు. మన హక్కుల సాధన కోసం, ప్రభుత్వ కళ్ళు తెరిపించడం కోసం రైతులంతా ఏకతాటిపైకి రావాలని కోరారు. ప్రభుత్వానికి ముఖ్యమైన డిమాండ్లు: కరువు మండలం ప్రకటన: కౌతాళం మండలాన్ని అధికారికంగా కరువు మండలంగా ప్రకటించాలి. పంట నష్టపరిహారం: నష్టపోయిన ప్రతి రైతును సర్వే చేసి, ఎకరాకు తగిన నష్టపరిహారాన్ని తక్షణమే మంజూరు చేయాలి. రుణాల మాఫీ ఉ రీషెడ్యూల్: వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయడంతో పాటు, వడ్డీ మాఫీ సౌకర్యం కల్పించాలి. ఉపాధి హామీ పనులు: వలసలను నివారించడానికి కూలీలకు గ్రామాల్లోనే ఉపాధి హామీ పనుల రోజులను పెంచాలి.సకాలంలో వర్షాలు పడక కౌతాళం మండల రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి కరువు సహాయక చర్యలు చేపట్టకపోతే రైతుల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వైసీపీ నాయకులు ఈ ప్రకటనలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఏకంబర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి మాజీ సర్పంచ్ పాల్ దినకర్ వెంకట్రాంరెడ్డి వడ్డే రాముడు మాజీ ఉపసర్పంచ్ తిక్కయ్య బంటకుంట మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి సమ్మద్ నర్సారెడ్డి మహమ్మద్ ఆదినారాయణ అంజి ముకన్న రాఘవరెడ్డి నరసింహులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే ఎంజీఆర్ పర్యటన



మెళియాపుట్టి, శివ సూర్య, అక్టోబర్ 02: మెళియాపుట్టి, పాతపట్నం మండలాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు విచ్చేయుచున్నారు.

**పర్యటన వివరాలు:**

---ఉ. 10:00 గం.లకు - సంత లక్ష్మీపురం వద్ద బి.టి. రోడ్డు ప్రారంభోత్సవం---ఉ. 11:00 గం.లకు - భరణికోట పంచాయతీ (కోతికొలింగాం) లో అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవం---మ. 12:00 గం.లకు - చాపరలో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన--మ. 12:30 గం.లకు - కోసమాల గ్రామంలో పల్లె పండుగ 3.0 , కార్నర్ మీటింగ్--మ. 01:30 గం.లకు - మెళియాపుట్టి మండల కేంద్రంలో గ్రంథాలయం, రెవెన్యూ పెట్రోల్ బంక్ శంకుస్థాపనలు--మ. 02:30 గం.లకు - రింపి రోడ్డు ప్రారంభోత్సవం---మ. 03:00 గం.లకు - కొత్తపేట బి.టి. రోడ్డు , అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవం--మ. 03:30 గం.లకు - పాతపట్నం మండల కేంద్రంలో రైతు బజార్ శంకుస్థాపన--సా. 04:00 గం.లకు - పాతపట్నం మండల కేంద్రంలో పలు రోడ్ల ప్రారంభోత్సవం---సా. 05:00 గం.లకు - సీదిలో బ్యాడ్మింటన్ కోర్టు శంకుస్థాపనకావున ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేయగలరని కోరుతున్నాము.

## ఎమ్మెల్యే ఎంజీఆర్ సమక్షంలో వైసీపీ నుండి టీడీపీలోకి 150 కుటుంబాలు చేరిక

----సీఎం చంద్రబాబు అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీలోకి వలస



మెళియాపుట్టి, శివ సూర్య,అక్టోబర్ 02: పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మెట్టూరు బిట్-1 గ్రామానికి చెందిన 150 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో



చేరాయి. గ్రామానికి చెందిన అధపాకల శంకర్, బర్రి గోవిందరావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, టీడీపీ విధివిధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పాతపట్నం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు (వీ+=) సమక్షంలో నూతనంగా చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

## పల్లె పండుగ 3.0 గ్రామసభ విజయవంతం

---వికసిత్ కరజాడ లక్ష్యంగా రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులు: బీజేపీ మండల అధ్యక్షుడు రవికుమార్



మెళియాపుట్టి, శివ సూర్య, అక్టోబర్ 02: మెళియాపుట్టి మండలం స్వర్ణ కరజాడ గ్రామంలో పల్లె పండుగ 3.0 లో భాగంగా శుక్రవారం గ్రామసభ ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఎస్ దేవి అధ్యక్షతన ఎదీ+ =ూవీ + క్షేత్ర సహాయకులు ఎం. అనిత ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ రవికుమార్ మాట్లాడుతూ ఎదీ+ =ూవీ + లోని 4 విభాగాల వారీగా 375 రకాల పనుల గురించి వివరించారు. గ్రామ అభివృద్ధికి శ్రామికులంతా కలిసికట్టుగా, నిజాయితీగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు కరజాడ రవి మాస్టర్ మాట్లాడుతూ.... -



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత్ కరజాడ, వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ అభివృద్ధి పనులకు రూ.11,085 కోట్ల నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. గ్రామానికి అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, నీటి గుంతలు, అత్యవసర భవనాలు, మినీ గోకులాలు, మొక్కల పెంపకం వంటి పనులు చేపట్టి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కె మురళీధర్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధి శ్రామికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల అక్రమ విక్రయాలపై ఉక్కుపాదం: కర్నూలు జిల్లాలో రూ.1.47 కోట్ల నిల్వలు సీజ్!

కౌతలంలో రెండు షాపులు 30 రోజుల పాటు సస్పెండ్



కౌతాళం ప్రతినిధి శరణ బసవ, అక్టోబర్ 2(శివ సూర్య న్యూస్)కర్నూలు, అక్టోబర్ 02: ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులకు పారదర్శకంగా ఎరువులు అందించడమే లక్ష్యంగా జిల్లా వ్యవసాయ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారిణి (ణాూా) పి.ఎల్.వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఇప్పటివరకు జిల్లాలో జరిపిన తనిఖీలలో రూ.1.47 కోట్ల విలువైన ఎరువులను సీజ్ చేశామని, రూ.1.05 కోట్ల విక్రయాలను నిలిపివేసి, 25 లైసెన్సులను సస్పెండ్ చేశామని ఆమె వెల్లడించారు. ఇందులో భాగంగా కౌతాళం మండలంలోని రాజభక్ష సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ (రూ.1.20 లక్షలు), శ్రీ శాంభవి ఫెర్టిలైజర్స్ (రూ.11.20 లక్షలు) లలో అక్రమ నిల్వలను సీజ్ చేసి, వారి లైసెన్సులను 30 రోజుల పాటు సస్పెండ్ చేసినట్లు వ్యవసాయ అధికారి శేషాద్రి పేర్కొన్నారు. జిల్లాలో ఎరువుల కొరత ఏమాత్రం లేదని, కృత్రిమ కొరత సృష్టించినా లేదా ఎక్కువ ధరలకు విక్రయించినా 'ఎరువుల నియంత్రణ చట్టం 1985' ప్రకారం లైసెన్సులు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల లభ్యతపై ఫిర్యాదుల కోసం 1800 425 4299, 8977702047 లేదా కమాండ్ కంట్రోల్ నెంబర్ 8341302863 ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.



గద్వాల్ (శివసూర్య )జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ టీ యు డబ్ల్యూ జె - ఐ జె యు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం గద్వాల పట్టణంలోని గాంధీ చౌక్‌లో గాంధీజీ విగ్రహం వద్ద ఐజేయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరు ఎన్ఈసీ తీర్మానం ప్రకారం గాంధీ జయంతిని 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తూ నిరసన తెలిపి, అనంతరం జిల్లా కలెక్టరేట్ లో డిమాండ్ల తో కూడిన వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ,?సమగ్ర మీడియా కమిషన్ మరియు నూతన వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి అని,?జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక కేంద్ర, రాష్ట్ర చట్టాలు తీసుకురావాలి అని?రద్దయిన 1955, 1958 వర్కింగ్ జర్నలిస్ట్ చట్టబద్ధమైన రక్షణలను పునరుద్ధరించాలి అని,?కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలి అని,?ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే క్యాష్‌లెస్ చికిత్స అందించేలా హెల్త్ కార్డులు ఇవ్వాలి అని తదితర డిమాండ్లను పరిష్కరించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు డిమాండ్ల పత్రాన్ని పంపడం జరిగిందని, అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ జె యు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళి - పారిశుధ్య కార్మికులకు ఆత్మీయ సన్మానం




మెళియాపుట్టి, శివ సూర్య, అక్టోబర్ 02: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మెళియాపుట్టి మండల కేంద్రంలో సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నేత డాక్టర్ సలాన శరత్ కుమార్ పాల్గొన్నారు. మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ౖాఎజ) ప్రాంగణంలో శ్రమదానం చేపట్టి పరిశుభ్రత పనులు నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను నాయకులు, అధికారులు కలిసి తొలగించి ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ప్రత్యేక



కార్యక్రమంలో వేకువజాము నుంచే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్న ముగ్గురు పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సలాన రాఘవరావు, వనజంగ రమేష్, మండల ఉపాధ్యక్షుడు వైశ్యరాజు శ్రీను, ప్రధాన కార్యదర్శి బొచ్చు పాపారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నక్క వెంకట్రావు, శాంతారావు, ఈశ్వర్ చౌదరి, డిప్యూటీ ఎంపీడీవో అప్పయ్య, పంచాయతీ ఈవో సురేష్ , ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొని స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని చాటారు.

## ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం లో గాంధీ జయంతి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 02జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతిని నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ రాజు సీనియర్ సహాయకులు లక్ష్మయ్య ఎపివో కొమురయ్య ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అక్టోబర్ 2 ఆలేరు పట్టణ కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దడిగే రమేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింసా సిద్ధాంతాలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిరిగిరి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుగుల కుమారస్వామి, కోశాధికారి శ్రావణ్, గౌరవ అధ్యక్షులు జుల శ్రీధర్ గౌరవ సలహాదారులు ఉపేంద్ర చారి, మల్లిగారి శ్రీనివాస్, బీరయ్య,దడిగే అనిల్, శివకుమార్, గుండు మధుసూదన్, బూడిద నరేష్, షేక్ మొహమ్మద్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 27 ఏళ్ల రాజకీయ ప్రస్థానం.. శ్రీధర్‌బాబుకు ఇనుముల సతీష్ అభినందనలు



మంథని, 02 అక్టోబర్ మంథని నియోజకవర్గ రాజకీయాల్లో ప్రవేశించి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై 27 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబును శాలువాతో సత్కరించారు. 1999లో మాజీ స్పీకర్ శ్రీపాదరావు మరణానంతరం శ్రీధర్‌బాబు రాజకీయాల్లోకి ప్రవేశించారని సతీష్ తెలిపారు. 1999 అక్టోబర్ 6న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మంథని నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి చందుపట్ల రాంరెడ్డిపై 15 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో శ్రీధర్‌బాబు తొలిసారి విజయం సాధించారని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఐదుసార్లు మంథని ఎమ్మెల్యేగా, రెండుసార్లు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. శ్రీధర్‌బాబు రాజకీయ ప్రస్థానంలో తొలి విజయానికి 27 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అభినందనలు తెలిపామని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించినట్లు సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ భార్య ఇనుముల విజేత పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి పథకానికి పన్నెండేళ్లు

### కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



అశ్వరావుపేట ఆర్సి / అక్టోబర్ 2 :పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించి పన్నెండేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు, నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచనల మేరకు దమ్మపేట మండల కేంద్రంలో మాజీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు బాల్య వివాహాలను అరికట్టే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రభుత్వం 2014 అక్టోబర్ 2న కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రారంభించిందన్నారు. ముస్లిం, క్రైస్తవ మైనారిటీ యువతుల కోసం షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఆడబిడ్డలను మోసం చేసిందని వారు ఆరోపించారు. తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కేసీఆర్ మళ్లీముఖ్యమంత్రి కావాలనిప్రజలుకోరుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, మాజీ మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసుబాబు, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు రావూరి వీరయ్య, నాయకులు వెలుగోటి మహేష్, వార్డు సభ్యులు దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూప రాంబాబు, బీసీ సెల్ మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వరరావు, పాశ్యం ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, ఎస్సీ సెల్ నాయకులు మద్దేల పుల్లారావు, కొలికపోగు ధర్మ, దండబత్తుల కాంతారావు, అడపా వెంకటనర్సయ్యానాయుడు, వాడపల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన....

ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి...

టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి....

జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేత...





జగిత్యాల జిల్లా,అక్టోబర్ 02, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల మంచినీళ్ల బావి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కిషన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు టీవీ సూర్యం, దాడుల కమిటీ సభ్యుడు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, హైదర్, రమణారెడ్డి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్, జగిత్యాల, మెట్పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, ధర్మపురి, కొడిమ్యాల, గొల్లపెల్లి, మల్యాల, సారంగాపూర్, బీర్పూర్ మండలాల ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, శశిధర్, బూరం సంజీవ్, అజీమ్, వినోద్, మల్లేశం, గోపి, వరప్రసాద్, గంగ మల్లయ్య, రాజ్ కుమార్, ప్రవీణ్, శ్రీనివాస రెడ్డి, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరీష్, నరేష్, సాజిద్ పాషా, గౌస్, శంకర్ గౌడ్, మనోజ్, యూనియన్ సీనియర్ నాయకులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి



భువనగిరి అక్టోబర్ 2 జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజి రెడ్డి,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంజపడుగు అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు -- సర్పంచ్ దండేవేన సంధ్య బాణేష్



మంథని, 02 అక్టోబర్ మంథని మండలం గుంజపడుగు గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ దండేవేన సంధ్య బాణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య బాణేష్ మాట్లాడుతూ గ్రామ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. వీఎంజీ రాంజీ ద్వారా గ్రామంలో 375 రకాల పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు. గ్రామానికి అవసరమైన రహదారులు, కుంటలు, చెరువుల మరమ్మతులు, ఇంకుడు గుంతలు, డ్రైనేజీ, సోక్‌పిట్లు, రైతులకు పొలం కుంటలు, పొలాలకు వెళ్లే దారులు వంటి పనులు చేపట్టవచ్చని వివరించారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో భూగర్భ జలాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా సంరక్షించుకోవాలని, గ్రామాభివృద్ధి నిధుల ద్వారా పాఠశాలలకు ప్రహరీ గోడలు, పంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులు చేపట్టవచ్చని తెలిపారు. గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరైన మంథని ఎస్సై సందీప్ కుమార్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మి, వార్డు సభ్యులు దొడ్డిపట్ల శంకర్, సాదుల సుజాత, సాదుల కళ్యాణి, దేవరకొండ పోచం, భోగె సంపత్, శనిగారపు సుమలత, దేవల్ల లక్ష్మి, బండి ఓదెలు, ఏఎన్ఎం పద్మ, వైష్ణవి, వర్కర్లు రమాదేవి, స్వప్న, సీఏలు రాధ, భూలక్ష్మి, వ్యవసాయ శాఖ ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పామాయిల్ ధర తగ్గింపును వెంటనే ఉపసంహరించాలి

దిగుమతి సుంకాల తగ్గింపుతో టన్నుకు రూ.384తగ్గడం దారుణం

పామాయిల్ టన్నుకు 25వేల రూపాయలు చెల్లించాలి: రైతు సంఘం

అశ్వరావుపేట ఆర్సి / అక్టోబర్ 2 పామాయిల్ దిగుమతి సుంకాలను తగ్గించడం వల్ల టన్నుకు



రూ.384 ధర తగ్గడాన్ని నిరసిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అప్పారావుపేట పామాయిల్ కర్మాగారం ఎదుటధర్నానిర్వహించారు. అనంతరం రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కర్మాగార నిర్వాహకుడునాగబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు దొడ్డా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాల వల్ల అనేక పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో గత నలభై సంవత్సరాలుగా సామాన్య రైతుల నుంచి పెద్ద రైతుల వరకు పామాయిల్ సాగును నమ్ముకుని జీవిస్తున్నారని తెలిపారు. దిగుమతి సుంకాలను తగ్గించడం వల్ల పామాయిల్ ధరలు పతనమవుతున్నాయని ఆరోపించారు. వ్యవసాయ రంగంలో దిగుమతి సుంకాలను మరింత తగ్గించే విధానాలను ప్రభుత్వం అనుసరిస్తే దేశీయ రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశీయ వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. పామాయిల్ రంగాన్ని రక్షించేందుకు రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పామాయిల్ టన్నుకు పాతిక వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, బాబురావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ కమిటీలో సభ్యత్వానికి అవకాశం

ఇద్దరు ఆర్టిఐ కార్యకర్తల ఎంపిక.. ఈ నెల 6లోగా దరఖాస్తుల సమర్పణ



మంచిర్యాల, అక్టోబర్ 2: సమాచార హక్కు చట్టం--2005 అమలును జిల్లాలో మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆర్‌టిఐ చట్టం అమలుకు సంబంధించి జిల్లాస్థాయిలో సమన్వయం, పర్యవేక్షణతో పాటు అమలు ప్రక్రియను మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు ఈ కమిటీ పనిచేయనుంది. కమిటీలో ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను నామినేషన్, రొటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు ఆసక్తి ఉన్న కార్యకర్తలు తమ దరఖాస్తులను జిల్లా ప్రజా సమాచార అధికారి/జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాల వద్ద ఈ నెల 6వ తేదీలోగా వ్యక్తిగతంగా సమర్పించాల్సి ఉంటుంది. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా దరఖాస్తులను పరిశీలించి ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సభ్యులుగా నామినేట్ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు అందుబాటులో ఉండేలా, చట్టం అమలులో ఎదురయ్యే సమస్యలను సమన్వయంతో పరిష్కరించే దిశగా కమిటీ కీలకంగా పనిచేయనుంది. జిల్లాలోని అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు గడువును దృష్టిలో ఉంచుకొని తమ దరఖాస్తులను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## అహింసా మార్గమే గాంధీ బాట.. మంథనిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



మంథని, 02 అక్టోబర్ : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మంథని గాంధీ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయిలి ప్రసాద్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించారని తెలిపారు. అహింసా మార్గంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తుచేశారు. సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం, పరిశుభ్రత వంటి అంశాలపై గాంధీ ప్రత్యేకంగా దృష్టి సారించారని తెలిపారు. శాంతి, అహింసా మార్గాల్లో ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. గాంధీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సేవలో జగిత్యాల బస్ స్టేషన్ సిబ్బంది....



జగిత్యాల జిల్లా, అక్టోబర్ 02, బస్సు మిస్సయి బ్యాగు, నగదు, ఫోన్ పోగొట్టుకుని దిక్కుతోచని స్థితిలో ఉన్న ఒక ప్రయాణికుడికి జగిత్యాల బస్ స్టేషన్ టీం అండగా నిలిచి తమ ఉదారతను చాటుకుంది. కాజీపేటకు చెందిన సిరిమల్లె ప్రవీణ్ అనే ప్రయాణికుడు వరంగల్ బస్ స్టేషన్‌లో నిజామాబాద్ వెళ్లే డీలక్స్ బస్సు ఎక్కాడు. ప్రయాణ మధ్యలో హుజూరాబాద్ బస్ స్టేషన్ వద్ద వాష్‌రూమ్‌కు వెళ్లి వచ్చేలోపే ఆ బస్సు అక్కడి నుండి బయలుదేరి వెళ్లిపోయింది. అతని బ్యాగుతో పాటు రూ. 80,000 విలువైన సెల్‌ఫోన్, పర్స్, ప్రయాణ టికెట్ కూడా బస్సులోనే ఉండిపోయాయి. టికెట్ కూడా తన వద్ద లేకపోవడంతో ఆ డీలక్స్ బస్సు ఏ డిపోకు చెందినదో తెలియక ప్రయాణికుడు తీవ్ర గందరగోళానికి గురయ్యాడు. వెంటనే అతడు జగిత్యాల బస్ స్టేషన్‌కు ఫోన్ చేసి తన పరిస్థితిని వివరించాడు. స్పందించిన డిపో మేనేజర్ ఎన్. రమేష్ ఆదేశాల మేరకు జగిత్యాల బస్ స్టేషన్ టీమ్ రంగంలోకి దిగింది. హుజూరాబాద్ మీదుగా నిజామాబాద్ వైపు వెళ్లే ప్రతి డీలక్స్ బస్సును సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చివరి ప్రయత్నంలో ఒక డీలక్స్ బస్సులో ప్రయాణికుడు చెప్పిన బ్యాగ్, ఫోన్, నగదు పర్స్ భద్రంగా లభించాయి. వెంటనే సిబ్బంది ప్రైవేట్ సాక్షుల సమక్షంలో ఆ వస్తువులను వీడియో తీసి భద్రపరిచారు. అనంతరం ప్రయాణికుడు ప్రవీణ్‌కు సమాచారం అందించి, ఆయన జగిత్యాల బస్ స్టేషన్‌కు చేరుకోగానే రూ. 80,000 ఫోన్, పర్స్, ఇతర వస్తువులను సురక్షితంగా అందజేశారు. పోయాయనుకున్న తన విలువైన వస్తువులు తిరిగి దక్కడంతో ప్రయాణికుడు ఆనందబాష్పాలు రాల్చాడు. సమయస్ఫూర్తితో, బాధ్యతాయుతంగా వ్యవహరించి సహాయం అందించిన జగిత్యాల డిపో మేనేజర్ ఎన్. రమేష్ కి, బస్ స్టేషన్ టీంకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మదనపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ పరిశుభ్రత విజయవంతం



ఆలేరు అక్టోబర్ 2 న్యూస్ గ్రామ పౌరునిగా నా బాధ్యత స్వచ్ఛతా హి సేవా ప్రతిజ్ఞ 2026నేను పరిశుభ్రత పట్ల నా అంకితభావాన్ని కొనసాగిస్తానని మరియు ఇందుకోసం తగిన సమయాన్ని కేటాయిస్తానని నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. నేను సంవత్సరానికి 100 గంటలు, అంటే వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రతా కార్యకలాపాల కోసం శ్రమదానం చేస్తాను. పరిశుభ్రత సాధనను నా నుంచి, నా కుటుంబం నుంచి, నా పరిసరాల నుంచి, నా గ్రామం నుంచి మరియు నా కార్యాలయం నుంచి ప్రారంభిస్తాను. నేను ఎప్పుడూ చెత్తను వేయను, అలా వేయనివ్వను. నా దైనందిన జీవితంలో సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ను ఉపయోగించను. సమర్థవంతమైన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కోసం నేను కృషి చేస్తాను. ఈ దృఢ విశ్వాసంతో, గ్రామాలు మరియు పట్టణాల్లో స్వచ్ఛతా హి సేవా మిషన్ సందేశాన్ని ప్రచారం చేస్తాను. నేను ఇక్కడ తీసుకునే ఈ ప్రతిజ్ఞను మరో 100 మందితో తీసుకునేలా ప్రోత్సహిస్తాను. వారితో కూడా పరిశుభ్రత కోసం 100 గంటలు కేటాయించేలా ప్రయత్నిస్తాను . పరిశుభ్రత దిశగా నేను వేసే ప్రతి అడుగు నా దేశాన్ని పరిశుభ్రంగా మార్చడానికి తోడ్పడుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను.

## బూడిద గణేష్‌ను పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు



మంథని, 02 అక్టోబర్: వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఇటీవల గుండెకు బైపాస్ శస్త్రచికిత్స చేయించుకొని చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మంథని పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై బూడిద గణేష్ నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. పేదలు, కార్మిక వర్గాల సమస్యలను ప్రజా ఉద్యమాల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఆయన చేస్తున్న కృషి కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న గణేష్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంగా తిరిగి వచ్చి కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన సేవలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సురేష్, కెవిపిఎస్ జిల్లా నాయకుడు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు బావు రవి, గణేష్ సన్నిహితులు పాల్గొన్నారు.

## గాంధీజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



చొప్పదండి మండలంక్టోబర్ 2: భారత జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గాంధీజీ దేశ స్వాతంత్ర్యోద్యమానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రజలకు గాంధీజీ చూపిన మార్గం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు

## అంబేద్కర్ విగ్రహ భూదాత కుటుంబానికికే కుల బహిష్కరణ శిక్ష

### మహాత్ముడి విగ్రహానికి జాగా ఇస్తే దక్కిన బహుమానం ఇదా కౌటలలో అమానుషం



కౌటల మండలం టాటినగర్, సెప్టెంబర్ 02: : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం టాటినగర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి దానం చేసిన దుర్గం మల్లయ్య కుటుంబం సామాజికంగా దూరం చేయబడుతున్న పరిస్థితి నెలకొందని గ్రామానికి చెందిన రత్నం తిరుపతి తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దుర్గం మల్లయ్య ఆరు గుంటల భూమిని దానం చేశారని, ప్రస్తుతం అదే స్థలంలో బుద్ధ మందిర నిర్మాణం కొనసాగుతోందని ఆయన వివరించారు.బుద్ధ మందిర నిర్మాణం కోసం గ్రామంలో ఇంటింటికీ రూ.3,000 చొప్పున చందా వసూలు చేసినట్లు రత్నం తిరుపతి తెలిపారు. చందాల వసూళ్లలో దుర్గం అంకుల్, రత్నం దాసు తదితర గ్రామ పెద్దలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే భూమిని దానం చేసిన దుర్గం మల్లయ్య వారసులు, ఆయన మనవడు రూ.3,000 చందా ఇవ్వలేదనే కారణంతో కులానికి దూరంగా ఉంచిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.సామాజిక ప్రయోజనం కోసం ఆరు గుంటల భూమిని దానం చేసిన కుటుంబాన్ని గౌరవించాల్సిన సమయంలో వారినే సామాజికంగా దూరం చేయడం బాధాకరమని రత్నం తిరుపతి అన్నారు. చందా విషయంలో ఏవైనా విభేదాలు ఉంటే వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాల్సి ఉండగా, ఒక కుటుంబాన్ని సామాజికంగా వెలివేసే పరిస్థితి తీసుకురావడం సరికాదన్నారు. ప్రతి వ్యక్తికి సమాన గౌరవం, సామాజిక స్వేచ్ఛ ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దుర్గం మల్లయ్య కుటుంబానికి ఎదురైన పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించి సమగ్రంగా విచారణ జరపాలని రత్నం తిరుపతి కోరారు. గ్రామంలో సామాజికంగా దూరం చేసే చర్యలకు ముగింపు పలికి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మాదిగ విద్యార్థుల జాతీయ సదస్సువిజయవంతం చేయాలి: కొలికపోగు కాంతారావు మాదిగ పిలుపు



అశ్వరావుపేట ఆర్సి / అక్టోబర్ 2స్):పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్సకళాశాలలోనిర్వహించనున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు.శుక్రవారం దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదస్సుకు సమయం కేవలం మూడు రోజులు మాత్రమే ఉన్నందునఉద్యమకారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తమ సొంత గ్రామాలతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో విద్యార్థులను గుర్తించి, సదస్సుకు హైదరాబాద్‌కు తరలివెళ్లేలా సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి నాయకుడు, నాయకురాలు బాధ్యతగా భావించి తమ వంతు కృషి చేయాలని, ఒక్కొక్కరు కనీసం ముగ్గురు విద్యార్థులను సదస్సుకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల్లో సామాజిక ఉద్యమం పట్ల అవగాహనపెంపొందించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కొలికపోగు క్రాంతికుమార్, రాయల పుల్లారావు, రావూరి వీరయ్య, దాట్ల అశోక్, సాయి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటర్ల పంపిణీ

### లబ్ధిదారులకు స్కూటర్ల తాళాలు అందజేసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి




నెల్లిమర్ల నియోజకవర్గం అక్టోబర్ 02)విజయనగరం: విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు, జిల్లా కలెక్టర్ శ్యామసుందర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ సహాయ కార్పొరేషన్ చైర్మన్ గుడిపూడి నారాయణ స్వామి పాల్గొని లబ్ధిదారులకు స్కూటర్లను అందజేశారు.ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన విభిన్న ప్రతిభావంతులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్వయంగా స్కూటర్ల తాళాలను అందజేసి, వాహనాలను పంపిణీ చేశారు. ఈ వాహనాలు




విభిన్న ప్రతిభావంతులు స్వయం ఆధారితంగా జీవించేందుకు, రోజువారీ ప్రయాణ అవసరాలను సులభతరం చేసేందుకు ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, విభిన్న ప్రతిభావంతుల సాధికారతకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.విభిన్న ప్రతిభావంతుల ఆత్మగౌరవం, స్వావలంబనకు దోహదపడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెల్లడించారు.

# బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ తొలగించే అధికారం మాది కాదుఆర్టీసీ పరిధిలోనే ఉంది..

### గ్రామసభలో సర్పంచ్ పగడాల రమాదేవి స్పష్టీకరణ...




అశ్వరావుపేట ఆర్సి / అక్టోబర్ 2 (దమ్మపేట మండల కేంద్రంలోని బస్టాండ్‌లో నిర్మించిన పెట్రోల్ బంక్‌ను తొలగించే అధికారం గ్రామపంచాయతీకి లేదని, అది ఆర్టీసీ సంస్థ పరిధిలోని అంశమని సర్పంచ్ పగడాల రమాదేవి స్పష్టం చేశారు. శుక్రవారం దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి కొల్లు దుర్గారావు ఆధ్వర్యంలో వీబీ--జీ రామ్ జీ పథకంపై గ్రామసభ నిర్వహించారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మాగాంధీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలు స్వయం సమృద్ధి సాధించాలన్న మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.గ్రామసభలో నూతనంగా అమలు చేస్తున్న వీబీ--జీ రామ్ జీ పథకం, పనిదినాల పెంపు, ఉపాధి హామీ కార్డుల మంజూరు, పనుల గుర్తింపు, గ్రామాభివృద్ధి ప్రణాళికలపై కార్యదర్శి కొల్లు దుర్గారావు, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపల్లి వెంకటేష్ ప్రజలకు వివరించారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, కాలువల



మరమ్మతులు, చెరువుల పునరుద్ధరణ, గిడ్డంగులు, ఎండబెట్టే ప్లాట్‌ఫారాలు, రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టే అవకాశం ఉందని తెలిపారు.

### బస్టాండ్ సమస్యపై గ్రామస్తుల ఆందోళన....

దమ్మపేటలో విశాలమైన బస్టాండ్ నిర్మించడంతో పాటు ప్రస్తుతం బస్టాండ్‌లో నిర్మించిన పెట్రోల్ బంక్ అంశాన్ని పరిష్కరించాలని గ్రామస్తులు సర్పంచ్‌కు వినతిపత్రాలు అందజేశారు. పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణం జరిగిందని ఆరోపిస్తూ, కోర్టు ఆదేశాల మేరకు నిర్మాణాలను తొలగించేలా సంబంధిత అధికారులకు నోటీసులు ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో పోలవరం ప్రాజెక్టు పూర్తయితే దమ్మపేట మీదుగా వందకు పైగా బస్సులు రాకపోకలు సాగించే అవకాశం ఉందని, ప్రస్తుత బస్టాండ్ పరిస్థితులు ప్రయాణికులకు, ముఖ్యంగా మహిళలకు ఇబ్బందికరంగా ఉన్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకుడు చిన్నంశెట్టి యుగంధర్ మాట్లాడుతూ దమ్మపేట బస్టాండ్ అభివృద్ధికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి ప్రజలు పలుమార్లు సమస్యను తీసుకెళ్లారని తెలిపారు. బస్టాండ్ అభివృద్ధి తన బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామ పెద్ద పగడాల రాంబాబు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో తమకు ఉన్న అధికారాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, అయితే బస్టాండ్‌లో నిర్మించిన పెట్రోల్ బంక్‌ను తొలగించే అధికారం పంచాయతీకి లేదని, ఆర్టీసీ సంస్థ పరిధిలోనే ఆ అంశం ఉంటుందని స్పష్టం చేశారు.అప్పికుంట చెరువు నుంచి వచ్చే వరద నీరు మోడల్ కాలనీ, గాయత్రినగర్, అర్బన్ కాలనీ జంక్షన్ వద్ద రోడ్లను ముంచకుండా కాలువ నిర్మించి రాంజీకుంట మీదుగా కోమలచెరువుకు మళ్లించాలని గట్ల నాగరాజు కోరారు.గ్రామసభలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు

### స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. నీటి పొదుపుపై అవగాహన

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జారె









అశ్వరావుపేట ఆర్ సి / అక్టోబర్ 2 ):అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలుతీసుకుంటున్నామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సంక్షేమ పథకాల అమలులో అర్హతే ప్రామాణికంగా ఉండాలని, ప్రభుత్వ ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.దమ్మపేట మండలంలోని పార్కలగండి, పట్వారిగూడెం, అంకంపాలెం తదితర గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, మౌలిక వసతులపై అధికారులతో చర్చించారు.ఆర్లపెంట గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామాల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. తాగునీరు, రహదారులు, కాలువలు, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

### నీటిని పొదుపుగా వినియోగించాలి...

ఇంటి ఇంటికీ తాగునీరు కార్యక్రమంలో భాగంగా నీటి పొదుపు, సురక్షిత తాగునీటి వినియోగంపై ప్రజలకు ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. నీటిని వృథా చేయకుండా ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని, భవిష్యత్ తరాల కోసం నీటి వనరులను కాపాడుకోవాలని సూచించారు. తాగునీటి వనరుల పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని కోరారు.ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీఅనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన వారు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమాల్లో దమ్మపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, తహసీల్దార్, ఉప కలెక్టర్ మద్దినేని మురళి, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఆర్‌ఐలు బిక్షమయ్య, వీరస్వామి, గృహనిర్మాణ శాఖ నియోజకవర్గ పరిశీలకులు జి. రాము, సర్పంచులు కూరం అర్జున్‌రావు, మోకాళ్ల గురుమూర్తి, కొమరం సుశీల, మడకం వరలక్ష్మి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలం యోధులపై దాడులు ఆపండి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై ఆసిఫాబాద్‌లో భగ్గుమన్న జర్నలిస్టులు!

### జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి, క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్.

### టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లో హోరెత్తిన నిరసన గళాలు.




కొమురం భీం ?ఆసిఫాబాద్, జిల్లా అక్టోబర్ 2: భారతదేశంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంబంగా భావించే జర్నలిస్టులకు రోజురోజుకూ రక్షణ కరువవుతోందని, కలం యోధుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతోందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 'జర్నలిస్ట్ డిమాండ్స్ డే' సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్ మీదుగా గాంధీ చౌక్ వరకు సాగిన ఈ ప్రదర్శనలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగారు.?ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ.. నేడు జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందుల నడుమ దయనీయ జీవితాలు గడుపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని, కొత్త లేబర్ కోడ్‌లలో రద్దయిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టబద్ధ హక్కులను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను కట్టడి చేసేందుకు పటిష్టమైన ప్రత్యేక కేంద్ర రక్షణ చట్టాన్ని తీసుకురావాలని స్పష్టం చేశారు.?ఇక రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ.. ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకూ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అందించి ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, కోశాధికారి అడపా సతీష్, ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, చంద్రకాంత్, నవీన్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. వేణుగోపాల్, డోంగ్రి రవీందర్ వారణాసి శ్రీనివాస్ తదితరులతో పాటు అహ్మద్ పాషా, నరేందర్, షేక్ జమీల్, మేకల శ్రీనివాస్, సురేష్ చారి, రాధాకృష్ణ చారి, రమేష్ రాథోడ్, సయ్యద్ సోజర్ తదితర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను చాటారు.

## వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం -- మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్




మంథని, 02 అక్టోబర్ ): వన్యప్రాణులు, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు. అడవులు, వన్యప్రాణుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి డీఎఫ్ఓ ఆదేశాల మేరకు మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్ ఆధ్వర్యంలో ఖాన్సాయిపేట, భట్‌పల్లి గ్రామాల్లో కార్డన్ సెర్చ్, రైడ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశాలు నిర్వహించారు. అడవుల్లో వన్యప్రాణుల సంచారం, వాటి ఆవాసాల పరిరక్షణ, అక్రమ వేట నివారణ వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. అడవులను నరికివేయడం, వన్యప్రాణులను వేటాడడం, వాటికి హాని కలిగించడం చట్టరీత్యా నేరమని ఎం.వి. నాయక్ తెలిపారు. వన్యప్రాణుల వేటకు పాల్పడినా, అటవీ సంపదను అక్రమంగా తరలించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడవులు కేవలం వన్యప్రాణులకు మాత్రమే కాకుండా మానవాళికి కూడా ఎంతో ముఖ్యమైనవని ఆయన అన్నారు. అడవుల పరిరక్షణలో స్థానిక ప్రజల సహకారం ఎంతో అవసరమని, అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు, వన్యప్రాణుల వేటకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే అటవీశాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అనంతరం శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో అటవీశాఖ సిబ్బంది, అధికారులు కలిసి క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. అభయారణ్య పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. అనంతరం ఏక్లాస్‌పూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు వన్యప్రాణులు, అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. వన్యప్రాణుల ఆవాసాలను కాపాడటం ద్వారా పర్యావరణ సమతుల్యతను పరిరక్షించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్‌తో పాటు మంథని, పెద్దపల్లి రేంజ్‌ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే, ఎన్‌హెచ్‌ఏఐ ప్రణాళిక




## ప్రమాదాల నివారణకు కృత్రిమ మేధ

## ట్రాక్‌లపై లోపాలు గుర్తింపు

## బోగీలు పట్టాలు తప్పకముందే అప్రమత్తత

## జాతీయ రహదారులపై గుంతలు, పగుళ్ల ట్రేస్

అమరావతి: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాల నివారణకు కేంద్ర రైల్వేశాఖ, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) శాఖులు ప్రత్యేక కార్యాచరణకు సన్నద్ధమవుతున్నాయి. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు(ఏఐ) పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ కార్యాచరణను రూపొందించాయి. రైల్వే ట్రాక్‌లపై లోపాలను ముందుగానే గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు రైల్వే శాఖ ప్రణాళిక రూపొందించగా... జాతీయ రహదారులపై 30 రకాల లోపాలను గుర్తించి సరిచేసేందుకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) సన్నద్ధమవుతోంది. ఆ మేరకు ఆ రెండు శాఖల కార్యాచరణ ఇలా ఉంది..

### పట్టాలు తప్పకముందే అప్రమత్తం చేసే సీబీఎం

రైలు బోగీలు పట్టాలు తప్పకుండా ముందుగానే గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు కేంద్ర రైల్వే శాఖ ఏఐ పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'కండీషన్ బేస్డ్ మానిటరింగ్(సీబీఎం) సిస్టం' పేరుతో ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. దక్షిణ కొరియాకు చెందిన గ్లోబిజ్ ఈ ఏఐ పరిజ్ఞానాన్ని రూపొందించింది. ముందుగా హైస్పీడ్ రైళ్లలో ఈ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది. అనంతరం దశల వారీగా ఇతర రైళ్లలో కూడా ప్రవేశపెట్టనుంది. ఏఐ ఆధారిత సెన్సార్లను రైళ్లలో ఏర్పాటు చేస్తారు. రైలు చక్రాలు, బోగీలు, తలుపులు, ఎలెక్ట్రికల్ సిస్టంలలో ఏర్పాటు చేస్తారు. రైలు ప్రయాణిస్తున్నప్పుడు వచ్చే వైబ్రేషన్లు, రైలు మెకానికల్ బిహేవియర్‌ను ఈ సెన్సార్లు రికార్డు చేస్తాయి. రైలులోనే పొందుపరిచే ఎడ్జ్ సర్వర్లు వాటిని వెనువెంటనే విశ్లేషిస్తాయి. రైలు పట్టాలపై ఎక్కడైనా లోపాలు ఉంటే రైలు వైబ్రేషన్లు, మెకానికల్ బిహేవియర్‌లో వ్యత్యాసం తెలుస్తుంది. అంటే కొంత దూరంలో ఎక్కడో ట్రాక్‌పై లోపాలు ఉన్నాయని గుర్తించి అప్రమత్తం చేస్తుంది. దాంతో వెంటనే లోకో పైలట్ ట్రైన్ వేగాన్ని తగ్గించడంతోపాటు అవసరమైతే నిలిపివేస్తారు. అనంతరం రైల్వే సాంకేతిక బృందాలు ట్రాక్ వెంబడి పరిశీలించి లోపాలను సరిచేస్తాయి. తద్వారా ముందుగానే అప్రమత్తమై రైలు పట్టాలు తప్పడం వంటి ప్రమాదాలను నివారించవచ్చు. అందుకోసం రూపొందించిన సీబీఎం విధానాన్ని దేశంలో అన్ని రైళ్లలో దశల వారీగా ప్రవేశపెట్టాలన్నదే లక్ష్యమని రైల్వే శాఖ వర్గాలు చెబుతున్నాయి.

### జాతీయ రహదారులపై డాష్‌కామ్ చెక్

జాతీయ రహదారులపై గుంతలతోపాటు ఇతర లోపాలు గుర్తించేందుకు 'డాష్‌కామ్ అనలిటిక్స్ సర్వీసెస్' పేరిట ఎన్‌హెచ్‌ఏఐ సరికొత్త కార్యాచరణను చేపట్టింది. అందుకోసం అత్యధిక రిజల్యూషన్ ఉన్న స్మార్ట్ కెమెరా సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. జాతీయ రహదారులపై రూట్ పెట్రోలింగ్ వాహనాలు(ఆర్‌పీవీ)లకు ఈ స్మార్ట్ కెమెరాలను అమరుస్తారు. పెట్రోలింగ్ చేస్తుంటే ఆటోమేటిగ్గా రహదారులను స్కాన్ చేస్తూ ఫొటోలు తీస్తాయి. 30 రకాల అంశాలను ఈ ఫొటోల ద్వారా గుర్తించవచ్చు. రహదారులపై చిన్న పగుళ్లు, గుంతలు, బారియర్లు లేకపోవడం, రాంగ్‌రూట్లో వాహనదారులు రోడ్లపైకి వచ్చేందుకు రోడ్లను కట్ చేయడం వంటివాటి ఫొటోలు నేరుగా 'సెంట్రల్ డేటా లేక్'పేరుతో ఏర్పాటు చేసే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుతాయి. ఆ ఫొటోల ద్వారా గుర్తించిన లోపాలను ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సరిదిద్దుతారు. జీపీఎస్ విధానం ద్వారా లోపాలు ఉన్న ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తించి మరమ్మతులు చేపడతారు. ఎన్‌హెచ్‌ఏఐ దేశంలో 40వేల కి.మీ. జాతీయ రహదారులను ఐదు జోన్లుగా విభజించి డ్యాష్‌కామ్ సిస్టం పరిధిలోకి తీసుకురానుంది. తద్వారా జాతీయ రహదారులపై ప్రమాదాలను తగ్గించాలన్నది ఎన్‌హెచ్‌ఏఐ లక్ష్యం.

# ప్రయోగాల నుంచి ప్రయోజనాల దిశగా..

## ఎంటర్‌ప్రైజ్ ఏఐ ముందున్న సవాళ్లు!




కృత్రిమ మేధ (ఏఐ) ఇప్పుడు కేవలం ప్రయోగశాలలకో, మొబైల్ యాప్‌లకో పరిమితమైన సాంకేతికత కాదు. ప్రపంచవ్యాప్తంగా వ్యాపార సంస్థలు తమ రోజువారీ కార్యకలాపాల్లో ఏఐని అంతర్భాగం చేసుకుంటున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో 'మోడల్ సామర్థ్యం' కంటే ఇప్పుడు దాని 'నిర్వహణా సామర్థ్యం' పైనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎంటర్‌ప్రైజ్ ఏఐ మనుగడకు నియంత్రణ, సమన్వయం కీలకంగా మారుతున్నాయిని ప్రముఖ సంస్థ గార్ట్‌నర్ అంచనా వేసింది.

### 2027 నాటికి 40 శాతం ప్రాజెక్టులు రద్దు?

గార్ట్‌నర్ అంచనా ప్రకారం, 2027 చివరి నాటికి సుమారు 40 శాతం ఏజెంటిక్ ఏఐ ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది. ఇందుకు కారణం.. అంచనాలకు మించి నిర్వహణ ఖర్చులు పెరగడం, వ్యాపార పరంగా స్పష్టమైన విలువ జోడింపు కనిపించకపోవడం వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదిలాఉండగా, కేవలం ఏఐ మోడల్స్‌ను కొనుగోలు చేయడం వల్ల లాభం లేదని, పని విధానాన్ని పునర్నిర్మించడం, పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారానే ఫలితాలు వస్తాయని మెకిన్సే పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.




### అడ్డంకిగా అవాస్తవ సమాచారం

ఏఐ వ్యవస్థలు ఇచ్చే సమాచారం ఎంతవరకు నమ్మదగినది? అనే ప్రశ్న ఇప్పుడు పెద్ద కంపెనీలను వేధిస్తోంది. కేపీఎంజీ 2025 నివేదిక ప్రకారం.. 54 శాతం మంది ప్రతినిధులు డేటాలో ఉన్న అశాస్త్రీయతను ప్రధాన రిస్క్‌గా భావిస్తున్నారు. 45 శాతం మంది ఏఐ సృష్టించే తప్పుడు సమాచారం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల వల్ల పైలట్ ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలోకి రావడానికి జాప్యం జరుగుతోంది. ఇక్కడే గవర్నెన్స్(నియంత్రణ) ప్రాముఖ్యత సంతరించుకుంటోంది. ఏఐ తీసుకునే నిర్ణయాలకు ఎవరు బాధ్యత వహించాలి? ఆ నిర్ణయం వెనుక ఉన్న లాజిక్ ఏమిటి? అనే అంశాలపై స్పష్టత లేకపోతే సంస్థలు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుంది.

### సమీకృత పరిష్కారం

ప్రముఖ టెక్ నిపుణుడు, ఎవాల్యుయేట్‌ఐక్యూ సహ వ్యవస్థాపకుడు సంజయ్ కొప్పికర్ అభిప్రాయం ప్రకారం.. ఎంటర్‌ప్రైజ్ ఏఐలో గవర్నెన్స్, సమన్వయం అనేవి విడివిడి అంశాలు కావు. ఇవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు. 'ఏఐని కేవలం అమలు చేయడం ముఖ్యం కాదు, దానిని నియంత్రించగలగడం, వివరించగలగడం, నమ్మదగినదిగా మార్చడం తక్షణ అవసరం' అని చెప్పారు.

### భారీ పెట్టుబడులు - రాబడిపై ఆందోళనలు

టెక్ దిగ్గజాలు జనరేటివ్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం బిలియన్ల డాలర్లు కుమ్మరిస్తున్నాయి. నిత్యం కొత్త వెర్షన్లు, కొత్త మోడల్స్ మార్కెట్లోకి వస్తుండటంతో పాత టెక్నాలజీ త్వరగా కాలం చెల్లిపోతోంది. దీంతో పెట్టుబడిని ఎలా వెనక్కి తీసుకోవాలనే దానిపై కంపెనీలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. దాంతో కంపెనీలు క్లౌడ్ కంప్యూటింగ్ ఖర్చులను తగ్గించుకోవడానికి చిన్న, ప్రత్యేకమైన మోడల్స్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఏఐ ఇచ్చే అవుట్‌పుట్ నమ్మదగ్గదిగా ఉంటేనే క్లయింట్లు డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉంటారు. అందుకే ట్రస్ట్‌ను ఒక ఫీచర్‌గా కంపెనీలు అమ్ముతున్నాయి. పూర్తిగా ఏఐపై ఆధారపడకుండా మానవ పర్యవేక్షణ ఉండేలా హైబ్రిడ్ వర్క్ ఫ్లోలను డిజైన్ చేస్తున్నాయి.

# వ్యూహాత్మక ఖనిజాల వేట

సాంకేతిక, రక్షణ రంగాల్లో స్వయంసమృద్ధి సాధించే దిశగా భారత్ కీలక అడుగు వేసింది. దేశీయంగా 'రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ల' (అరుదైన అయస్కాంత ఖనిజాలు) ఉత్పత్తిని భారీగా పెంచడమే కాకుండా లిథియం వంటి కీలక ఖనిజాల అన్వేషణను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2030 నాటికి ఏడాదికి 5,000 టన్నుల అరుదైన అయస్కాంత ఖనిజాల ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ లోక్‌సభలో వెల్లడించారు.

### విశాఖలో ప్లాంట్ ప్రారంభం

అణుశక్తి విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం, విశాఖపట్నంలో 'సమారియం-కోబాల్ట్' అయస్కాంతాల తయారీ ప్లాంట్ ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించింది. దీని ప్రస్తుత సామర్థ్యం ఏడాదికి 500 టన్నులు. తదుపరి దశలో దీన్ని 2,000 టన్నులకు, ఆపై 2030 నాటికి 5,000 టన్నులకు పెంచనున్నారు. నియోడైమియం-ఐరన్-బోరాన్ వంటి అధునాతన అయస్కాంతాల తయారీపై పైలట్ ప్రాజెక్టును కూడా ప్రభుత్వం చేపట్టింది.




### పెరుగుతున్న డిమాండ్.. ప్రైవేటు భాగస్వామ్యం

ప్రస్తుతం దేశంలో ఈ అయస్కాంతాల అవసరం ఏడాదికి 4,000 టన్నులుగా ఉండగా 2030 నాటికి అది 8,000 టన్నులకు చేరుతుందని అంచనా. ఈ అంతరాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం అణుశక్తి చట్టంలో సవరణలు తీసుకువచ్చింది. తద్వారా కీలక ఖనిజాల అన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి పచ్చజెండా ఊపింది. అయితే, యురేనియం వంటి వ్యూహాత్మక వనరులపై మాత్రం ప్రభుత్వ నియంత్రణ కొనసాగుతుంది.

### లిథియం అన్వేషణపై దృష్టి

ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పునరుత్పాదక ఇంధన నిల్వలకు అత్యంత కీలకమైన లిథియం కోసం రాజస్థాన్‌లోని దేగానా, జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి జిల్లాల్లో ముమ్మరంగా పరిశోధనలు సాగుతున్నాయి. దేగానాలో ప్రాథమిక సర్వేలు పూర్తయ్యాయని త్వరలోనే తవ్వకాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 'రేర్ ఎర్త్ కారిడార్ల'ను ఏర్పాటు చేయడం ద్వారా ఖనిజ శుద్ధి ప్రక్రియను బలోపేతం చేయనున్నారు.

### వీటిని ఎందుకు ఉపయోగిస్తారు?

ఈ అరుదైన ఖనిజాలు కేవలం ఎలక్ట్రానిక్స్ కోసమే కాకుండా.. రక్షణ రంగంలో క్షిపణులు, రాడార్ల తయారీలో, అంతరిక్ష రంగంలో శాటిలైట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్‌లో, గ్రీన్ ఎనర్జీ విభాగంలో విండ్ టర్బైన్లు, ఈవీ మోటార్లలో ఇవి అత్యంత కీలకం. రాజస్థాన్, గుజరాత్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో శిలల రూపంలో ఉన్న ఖనిజ నిక్షేపాలను వెలికితీయడం కొంత సంక్లిష్టమైనప్పటికీ అధునాతన సాంకేతికతతో ఈ సవాలును అధిగమిస్తామని కేంద్రం ధీమా వ్యక్తం చేసింది.

# అచ్చం అమ్మలా...

## నేడు ఆటిజం అవేర్‌నెస్ డే

## చాట్‌బాట్

సాంకేతికతకు, సామాజిక స్పృహ తోడైతే అది మానవత్వానికి మరో అడుగు అవుతుంది. ఆటిజం ఉన్న పిల్లల కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు, సవాళ్ల గురించి తెలుసుకున్న ముగ్గురు ఇంజినీరింగ్ స్టూడెంట్స్ 'అయ్యో!' అనుకోవడానికి మాత్రమే పరిమితం కాలేదు. తమ ఆలోచనలు, సాంకేతిక జ్ఞానానికి పదును పెట్టి ఆటిజం ఉన్న పిల్లల పేరెంట్స్‌ను అన్ని రకాలుగా గైడ్ చేసే 24/7 థెరపిటిక్ ఏఐ--చాట్‌బాట్‌ను రూపొందించి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. సాంగ్లీ (మహారాష్ట్ర)లోని రాజారాంబాపు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లో తెల్లవారుజామున అక్కడొకరు, ఇక్కడొకరు నిద్ర లేస్తున్నారు. అయితే ఒక కంప్యూటర్ ల్యాబ్ లోపల ముగ్గురు యువ ఇంజినీర్‌లు మాత్రం నిద్ర అనేదే లేకుండా దీక్షగా పనిలో నిమగ్నమయ్యారు. కోడ్‌ను మెరుగు పరుస్తూ, రెస్పాన్స్‌ను పరీక్షిస్తూ ఏఐ సిస్టమ్‌కు శిక్షణ ఇస్తున్నారు. 'న్యూరోస్టార్స్'గా పిలవబడే వైష్ణవి రాజ్‌కుమార్ పాటిల్, అభిషేక్ శివప్రసాద్, గణేష్ రామచంద్రలకు అదొక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా మారింది. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు రోజూ ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించడంలో సహాయపడడానికి రూపొందించిన వారి ఏఐ--ఆధారిత చాట్‌బాట్ నేషనల్ ఏఐ హ్యాక్‌థాన్‌లో (గ్రాస్ప్ 2026 గెలుచుకుంది. అయిదువేల మంది విద్యార్థులతో పోటీపడి ఈ ముగ్గురు 'ఏఐ ఫర్ సోషల్ గుడ్' విభాగంలో మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. లక్ష రూపాయల నగదు, మెంటర్‌షిప్ అవకాశాలు, ఇంటర్న్‌షిప్స్, ఒక యూరోపియన్ యూనివర్శిటీతో కలిసి పనిచేసే అవకాశం వారికి లభించింది.

### ఆ రోజు నుంచే...

ఈ ముగ్గురు మిత్రుల క్లాస్‌మేట్ ఒకరు ఒకరోజు తన సోదరికి ఉన్న ఆటిజం సమస్య గురించి వివరిస్తూ, తమ కుటుంబం పడే బాధలను చెప్పుకుంటూ వచ్చాడు. 'అయ్యో!' అనుకోవడానికే పరిమితం కాలేదు వారు. ఎంతోమంది యువతీయువకులతో 'యునైటెడ్ ఫర్ ఆటిజమ్' పేరుతో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఊరూవాడ, పాఠశాలలు తిరుగుతూ ఆటిజం గురించి అవగాహన పరిచేవారు. కాలక్రమంలో ఇది 'డ్రీమ్ ఉడాన్ ఫౌండేషన్' అనే రిజిస్టర్డ్ ఎన్‌జీవోగా రూపాంతరం చెందింది. 'డ్రీమ్ ఉడాన్ ఫౌండేషన్'తో ప్రయాణం ప్రారంభించిన తరువాత లోపాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోగలిగారు. మన దేశంలో ఆటిజం అనేది నిర్మాణాత్మక సవాళ్లతో కూడుకొని ఉంది. ఆటిజం గురించి బొత్తిగా అవగాహన లేని తల్లిదండ్రులు, పరిమిత సంఖ్యలో థెరపిస్ట్‌లు, అరుదైన సెషన్‌లు, అధిక ఖర్చులు... ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. కోవిడ్ కల్లోల కాలం తరువాత ఆటిజం కేసుల సంఖ్య 30 శాతం పెరిగిందనే వార్త ముగ్గురు మిత్రులను ఆందోళనకు గురి చేసింది.




### ఆ పరిశోధన ఫలితమే....

శాస్త్రీయమైన మార్గదర్శకత్వం ఉంటే 'ఇలా చేయాలి...అలా చేయకూడదు' అనే అవగాహన తల్లిదండ్రులకు ఉంటుంది. అయితే చాలామంది తల్లిదండ్రులకు శాస్త్రీయ మార్గదర్శకత్వం దొరకడం లేదు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని టెక్నికల్ స్టూడెంట్స్‌గా 'ఆటిజం కేర్'కు సంబంధించి అందుబాటులో ఉండే, తక్కువ ఖర్చు అయ్యే సాంకేతికత వైపు దృష్టి పెట్టిన ముగ్గురు మిత్రులు ఎన్నో పరిశోదనలు చేశారు. వారి పరిశోధన ఫలితమే.. 24/7 థెరపటిక్ ఏఐ--పవర్డ్ చాట్‌బాట్. 'ఇలా ఉండాలి... అంటూ చాట్‌బాట్‌కు సంబంధించి ఐడియా అయితే ఉందిగానీ, ఎలాంటి టూల్స్‌ను ఉపయోగించాలనేది మాకు తెలియదు' అని తొలిరోజులను గుర్తు చేసుకున్నాడు అభిషేక్. సాంకేతికతకు సంబంధించి తమ డిపార్ట్‌మెంట్ హెడ్ సహాయం తీసుకున్నారు. దీనికి ముందు...'చాట్‌జీపీటి కూడా ఆటిజంకు సంబంధించి మనం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతుంది కదా, మరి మీ ప్రత్యేకత ఏమిటి?' అని డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రశ్నించారు. దీంతో మరింత లోతుగా పర్యశోధించాలనుకున్నారు. గూగుల్ సహకారంతో జరిగిన 'హాక్‌థాన్' వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చింది. నెలరోజుల పాటు మెంటార్‌షిప్, గూగుల్ క్లౌడ్ టూల్స్‌కు యాక్సెస్ దొరకడంతో తమ సాంకేతిక విధానాన్ని అన్ని రకాలుగా మెరుగుపర్చుకునే అవకాశం వచ్చింది.

### స్కోర్ ఆధారంగా....

డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రశ్న ముగ్గురిని విస్తృతమైన పరిశోధన క్షేత్రంలోకి తీసుకువెళ్లింది. తమ అన్వేషణలో భాగంగా రీట్రైవల్--అగ్‌మెంటెడ్ జనరేషన్ (ఆర్‌ఏజీ), ఆగ్నెటిక్ ఏఐలాంటి సాంకేతికతను అధ్యయనం చేయడం ప్రారంభించారు. కుటుంబాలతో ఎక్కువ సమయం గడిపిన కొద్దీ ప్రతి బిడ్డ అవసరాలు భిన్నంగా ఉంటాయని, ఆ అవసరాలకు తగినట్లుగా పరిష్కారాలు ఉండాలని ఆలోచించారు. అప్లికేషన్‌లో ఏక్యూ పరీక్షను ప్రవేశపెట్టారు. ఇది ప్రామాణికమైన క్లినికల్ స్క్రీనింగ్ సాధనం. దీనిని మరింత పర్సనలైజ్‌డ్‌గా తీర్చిదిద్దారు.

'తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చినప్పుడు చాట్‌బాట్ స్కోర్‌ను రూపొందిస్తుంది. స్కోర్ 20 కంటే తక్కువ ఉంటే తక్కువ అని, 20 నుండి 30 మధ్య ఉంటే మధ్యస్థం అని, 30 కంటే ఎక్కువ ఉంటే సమస్య అధికం అని అర్థం. వీటి ఆధారంగా మేము సమాధానాలను సర్దుబాటు చేస్తాం' అని విపులీకరించాడు అభిషేక్. రెండో దశలో భాగంగా థెరపిస్ట్‌లతో మాట్లాడి వారు నిర్వహించే సెషన్‌లలోని విషయాల గురించి తెలుసుకున్నారు. ఆటిజం పిల్లలకు సంబంధించి తల్లిదండ్రులు రోజువారీగా ఎదుర్కొనే ఇబ్బందులు... అస్మాత్తుగా తీవ్రమైన కోపం, నిద్ర సమస్యలు... మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని బిహేవియరల్ ట్రాకర్‌ను రూపొందించారు.

### డైలీ ట్రాకర్

పిల్లల్లో కొన్ని కీలక ప్రవర్తనలను (కీ బిహేవియర్స్) గుర్తించాం. నిద్ర తీరు, సంభాషణ, మానసిక స్థితి... మొదలైన వాటి ఆధారంగా తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలను నిరంతరం పర్యవేక్షించేలా డైలీ ట్రాకర్‌ను రూపొందించాం. తల్లిదండ్రులు రోజూ నమోదు చేసే వివరాలను వీక్లీ ఇన్‌సైట్స్‌గా కన్వర్ట్ చేస్తుంది సిస్టమ్. కీలకమైన ప్రవర్తనల ఆధారంగా ఆటిజం ఉన్న పిల్లలను దృష్టిలో పెట్టుకొని డ్యాష్‌బోర్డ్ తయారవుతుంది. పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు ఏం చేయాలో తల్లిదండ్రులకు అర్థం కాకపోతే చాట్‌బాట్‌ను అడగవచ్చు. అది క్షణాల్లోనే సమాధానం ఇస్తుంది.

# జేబులో జ్యూసర్.. బాటిల్ బ్యాగ్ ఇవిగో సమ్మర్ గ్యాడ్జెట్స్



మీ సమ్మర్‌ను రిఫ్రెషింగ్‌గా మార్చే 'స్మార్ట్' మ్యాజిక్ ఇదిగో! ఈ అదిరిపోయే గాడ్జెట్స్‌తో చెమటలకు గుడ్ బై చెప్పేసి, చిల్ అవ్వండి!

జేబులో జ్యూసర్!

ఆఫీసులో ఉన్నప్పుడైనా లేదా జిమ్ పూర్తి చేసొచ్చినా, బయట దొరికే షుగర్ డ్రింక్స్ తాగి విసిగిపోయారా? ఎక్కడున్నా సరే 'ఫ్రెష్'గా జ్యూస్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇందుకోసమే వచ్చేసింది ఈ రీచార్జబుల్ పోర్టబుల్ జ్యూసర్! ఇది మామూలు మిక్సీ కాదు, మీరు ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లగలిగే ఒక మినీ మ్యాజిక్ బాటిల్! పైగా దీనికి వైర్లు లేదా ప్లగ్ పాయింట్లతో పనిలేదు. ఇందులో ఉన్న పవర్‌ఫుల్ బ్యాటరీని మీ మొబైల్ చార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో చార్జ్ చేసుకుంటే చాలు. ప్రయాణాల్లో ఉన్నా, క్యాంపింగ్‌లో ఉన్నా సెకన్లలో తాజా ఫ్రూట్ జ్యూస్‌లు, స్మూతీలు రెడీ అయిపోతాయి. జ్యూసర్ లీక్--ప్రూఫ్ డిజైన్‌తో వస్తుంది, కాబట్టి మీ బ్యాగ్‌లో పెట్టుకున్నా చిందుతుందనే భయం ఉండదు. ధర రూ. 570 మాత్రమే!

### బాటిల్ బ్యాగ్!

బయటకి వెళ్ళినప్పుడు వాటర్ బాటిల్‌ను చేత్తో పట్టుకోలేక, బ్యాగ్‌లో పెడితే లోపల ఉన్న వస్తువులు తడిసిపోతాయని టెన్షన్ పడుతున్నారా? ఇకపై మీ బాటిల్‌ను స్టయిలిష్‌గా మోసుకెళ్లడానికి వచ్చేసింది ఈ వాటర్ బాటిల్ క్యారియర్ బ్యాగ్! ఇందులో బాటిల్‌తో పాటు మీ ఫోన్, డబ్బులు లేదా తాళాలు పెట్టుకోవడానికి ఒక జిప్పర్ పాకెట్ కూడా ఉంటుంది. పైగా దీనికి ఉన్న అడ్జస్టబుల్ షోల్డర్ స్ట్రాప్ వల్ల ఎవరికైనా ఇట్టే సెట్ అయిపోతుంది. వాటర్ ప్రూఫ్ మెటీరియల్‌తో తయారు చేయడం వల్ల వర్షం పడినా మీ ఫోన్, బాటిల్ సేఫ్‌గా ఉంటాయి! ఆఫీసుకైనా, జిమ్‌కైనా లేదా ట్రావెలింగ్‌కైనా ఈ బ్యాగ్ మీకు మంచి క్లాసీ లుక్‌ను ఇస్తుంది.

ధర రూ. 500 మాత్రమే!

### ఐస్ ముక్కల 'మ్యాజిక్ కప్పు'!

ఫ్రిజ్‌లో ఉన్న ఐస్ ట్రే నుంచి ఐస్ ముక్కల్ని తీయడానికి కుస్తీ పడుతున్నారా? తీరా తీశాక అవి అక్కడక్కడా విరిగిపోయి చిరాకు తెప్పిస్తున్నాయా? అయితే మీకోసం వచ్చేసింది ఈ సిలికాన్ ఐస్ మేకర్ కప్పు! ఇది మామూలు ఐస్ ట్రే కాదు, ఒక స్మార్ట్ సిలికాన్ సిలిండర్. ఇందులో నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టుకుని ఐస్ తయారు చేసుకోవచ్చు. దీనికున్న చిన్న బటన్ నొక్కితే చాలు, అరవై చిన్న చిన్న ఐస్ ముక్కలు టకటకా రాలిపోతాయి! చూడటానికి కప్పులా చాలా చిన్నగా ఉంటూ, మీ ఫ్రిజ్‌లో అస్సలు చోటు ఆక్రమించదు. ఫుడ్ గ్రేడ్ సిలికాన్ తో తయారవ్వడం వల్ల చాలా సేఫ్, పైగా దీనికి ఉన్న మూత వల్ల ఫ్రిజ్‌లోని ఇతర వాసనలు ఐస్‌కు అంటుకోవు. ధర కేవలం రూ. 400 మాత్రమే!

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801
, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458,
PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.